


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


**ప్రజా రవాణాను వాడదాం..**

**ఇంధనాన్ని పొదుపు చేద్దాం: కలెక్టర్**

3లో




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 164 పేజీలు - 08 వెల - 05/- శనివారం 13-06-2026


# ప్రజల నమ్మకాన్ని పొందాం... నిలబెట్టుకుంటాం




**- 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి**

- ఎంతో చేశాం... మరింతగా అభివృద్ధి చేస్తాం
- కేంద్ర సాయాన్ని, ప్రధాని మోదీ చేయూతను మరువలేం
- మేనిఫెస్టో అమలుపై చర్చకు సిద్ధం
- కూటమిది పాజిటివ్ పాలిటిక్స్... గొడ్డలి పార్టీది పాయిజన్ పాలిటిక్స్
- నాడు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు... నేడు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- రాజధానిపై మూడు ముక్కలాట...మావిగనో...? వాటికనో...?
- ఎమ్మెల్యేలు ప్రజా సేవకులే కానీ పెత్తందారులు కాదు
- ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టను... చర్యలుంటాయ్

మిగతా 2లో

తిరుపతి, జూన్ 12:లి 2024 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను గెలుపుగా కాకుండా... బాధ్యతగా భావిస్తూ పాలన మొదలు పెట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనపై ప్రజల్లో నమ్మకం కలిగింది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన కొనసాగిస్తామని సీఎం వెల్లడించారు. శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గం దామినీడులో రెండేళ్ల పాలనపై జరిగిన విజయోత్సవ సభకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం పేరుతో చేపట్టిన ఈ సభలో పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సుపరిపాలనలో భాగంగా అందిస్తున్న సేవలను సభావేదికగా చెప్పారు. ఇక రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్న కేంద్రం.. చేయూతనందిస్తున్న ప్రధాని మోదీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. రెండేళ్ల కాలంలో డబుల్ ఇంజిన్ సర్కార్ చేసిన ప్రగతిని వివరించడంతోపాటు... రాష్ట్రంలో జరుగుతున్న కుట్రలపైనా అప్రమత్తంగా ఉండాలని సీఎం హెచ్చరించారు. ఇక ప్రజా ప్రతినిధులు పెత్తందార్లుగా కాకుండా.. ప్రజా సేవకులుగా మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. ప్రధాని మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి రాష్ట్రాన్ని గెలిపిద్దాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడదామని ఇచ్చిన పిలుపునకు మద్దతు పలికారు. 57 శాతం ఓట్ షేర్ తో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. 164 సీట్లతో ఎన్డీఏకు అధికారాన్ని అందించారు. 2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు. ప్రశ్నించిన ప్రజలను వేధించారు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పవన్ కళ్యాణ్ ను ఇబ్బందులు పెట్టారు.

## విద్యుత్ చార్జీలపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి

2



**● జగన్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థలో సృష్టించిన విధ్వంసాన్ని సరిదిద్దామన్న గొట్టిపాటి ● రాబోయే మూడేళ్లలో కూడా విద్యుత్ ఛార్జీలను పెంచబోమని స్పష్టీకరణ ● ట్రూడౌన్ విధానం ద్వారా యూనిట్‌కు 13 పైసల చొప్పున ఛార్జీలను తగ్గించామని వెల్లడి**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్రంగా దెబ్బతిన్న విద్యుత్ రంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విజయవంతంగా పునరుద్ధరించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

## మన గొప్ప ఎగుమతి మన ప్రజలే: విశాఖ సదస్సులో లోకేశ్



**● వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యమన్న మంత్రి లోకేష్ ● నైపుణ్యం కలిగిన మానవ వనరులతోనే పోటీ సామర్థ్యం పెరుగుతుందని స్పష్టీకరణ ● స్పీడ్, బ్రాండ్ సీబీఎన్, బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఏపీ ప్రత్యేకతలని వెల్లడి ● యువతకు ఉపాధి అవకాశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లు ● దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని వెల్లడి**

మిగతాది 2లో

## అమిత్ షా చెబుతున్న ఈ బియ్యం ప్రత్యేకత ఏంటి?

**ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి పోషకాలతో ఈ బియ్యం తయారీ**

2



- ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీతో రక్తహీనతను నివారించవచ్చన్న అమిత్ షా
- 80 కోట్ల మందికి ఉచితంగా పోషకాలు నింపిన బియ్యం పంపిణీ
- 2028 డిసెంబర్ వరకు పథకాన్ని పొడిగిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం

దేశంలో రక్తహీనత, పోషకాహార లోపాలను అరికట్టేందుకు ఫోర్టిఫైడ్ బియ్యం (పోషకాలతో కూడిన బియ్యం) పంపిణీ ఎంతగానో దోహదపడుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) పథకం

## మీనాక్షి రాజ్యసభ

**నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి**

2



**● ప్రతి అంశానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ దర్యాప్తులు ఏర్పాటు చేస్తోందన్న కేటీఆర్ ● మీనాక్షికి వ్యతిరేకంగా కొందరు కాంగ్రెస్ నేతలు వ్యవహరించి ఉండొచ్చని వ్యాఖ్య ● పార్టీ ద్రోహులను రాహుల్ గాంధీ గుర్తించాలని సూచన**

కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది



- ఇటీవల పవన్ సభకు అనుమతి నిరాకరించిన తెలంగాణ ప్రభుత్వం
- శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమే అన్న రేవంత్

తెలంగాణలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉందని, పవన్ కల్యాణ్‌కు కూడా అదే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ నిర్వహించాలనుకున్న బహిరంగ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందించిన సీఎం... ఆ నిర్ణయం పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని వివరించారు. ఇందులో రాజకీయ కోణం ఏదీ లేదని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం

మిగతాది 2లో

## ఇరాన్‌తో ట్రంప్ ఒప్పందంలో ప్రపంచాన్ని మార్చే 5 కీలక హామీలు?



- హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవడానికి ఇరాన్ అంగీకారం?
- ఇరాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు ఎత్తివేయనున్నట్లు సమాచారం
- కాల్పుల విరమణను మరో 60 రోజులు పొడిగించే ప్రతిపాదన
- అణ్వాయుధాల అభివృద్ధి చేయబోమని ఇరాన్ హామీ!
- ఇరాన్ పరిసర ప్రాంతాల నుంచి అమెరికా బలగాల ఉపసంహారణ

మిగతాది 2లో

## నిరుద్యోగులకు శుభవార్త

**: ఏపీలో 529 వైద్య పోస్టుల భర్తీకి ప్రకటన**

- ఏపీలో 419 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల
- కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి ఆరోగ్య శాఖ ప్రకటన
- ఫార్మసిస్ట్, మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ పోస్టులు కూడా భర్తీ
- జూన్ 13 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ
- ప్రభుత్వ ఆసుపత్రులు, యూపీహెచ్‌సీలలో ఖాళీల భర్తీ




2

ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగార్థులకు వైద్య, ఆరోగ్య శాఖ తీపి కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను

# ప్రజల నమ్మకాన్ని పొందాం... నిలబెట్టుకుంటాం

2024 ఫలితాలను గెలుపుగా కాదు రాష్ట్ర పునర్నిర్మాణానికి అప్పజెప్పిన బాధ్యతగా భావించాం. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నాం. అధికారం చేపట్టే సమయానికి అన్ని రంగాల్లో సంక్షోభం-వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. 2019లో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం రూ.10 లక్షల కోట్ల అప్పుతో ముగిసింది. కేంద్ర పథకాలను, సాగునీటి పథకాలను నిర్వీర్యం చేశారు. ఇన్వెస్టర్లను వెంటాడి వేటాడి తరిమేశారు. యువత భవిష్యత్తును దెబ్బ తీశారు. ప్రశ్నించిన ప్రజలను వేధించారు. నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పవన్ కల్యాణ్ ను ఇబ్బందులు పెట్టారు. మేం కుంగిపోకుండా, వెనకడుగు వేయకుండా పనిచేసి ప్రజల కోసం నిలబడ్డాం. రాష్ట్ర దుస్థితిని చూసి భయపడకుండా 7 శ్వేత పత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవ విషయాలు తెలియచేసాం. ప్రజలు చూపిన విజ్ఞతతో డబుల్ ఇంజన్ సర్కార్ గెలిచింది. రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజలు విజ్ఞత చూపారు. ఓట్లేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టాం. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**గత ప్రభుత్వంలో ఎన్నో అవకాశాలను పోగొట్టుకున్నాం**

"2019-24 మధ్య కాలంలో ఐదేళ్ల పాటు ఏపీ అవకాశాల్ని పోగొట్టుకుంది. విధ్వంసాన్ని సరి చేసేందుకు ఒక్కో అడుగూ ముందుకు వేస్తున్నాం. ప్రజల సేవకు పునరంకితం కావడానికే ఈ విజయోత్సవ సభను నిర్వహించుకుంటున్నాం. విమర్శలకు ఆధారాలతో సహా సమాధానం చెప్పే గుండె ధైర్యం ఎన్డీఏ ప్రభుత్వానికి ఉంది. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలన ఇస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. ఇచ్చినట్టే పాలన అందిస్తున్నాం. సూపర్ సిక్స్ తో పాటు మేనిఫెస్టోలో హామీల అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని సాధించాం. ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ.65 వేల కోట్ల పెన్షన్లు, తల్లికి వందనం ద్వారా చిన్నారులకు చదువు చెప్పిస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా 71 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించాం. అన్నదాత సుఖీభవ కింద కేంద్రంతో కలిసి రూ.20 వేలు ప్రతీ రైతుకూ అందించాం. 24 గంటల్లోనే ధాన్యం కొనుగోళ్ల డబ్బులు చెల్లి?స్తున్నాం. గీత కార్మికులు, వడ్డెర్లు, అర్చకులు, ఇమామ్ లు, మౌజన్లు ఇలా అందరినీ గుర్తుపెట్టుకుని మరీ సంక్షేమం అందిస్తున్నాం. ఎస్సీ,ఎస్టీ, బీసీల సహా అందరికీ సబ్సీడీపై సోలార్ రూఫ్ టాప్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. పీ4 ద్వారా సమాజంలో జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాం. విద్య వైద్యానికి ప్రాధాన్యం ఇస్తూ సంజీవని ప్రాజెక్టు చేపట్టాం. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మంది టీచర్ పోస్టుల భర్తీతో పాటు 5757 మంది కానిస్టేబుళ్లను కూడా నియమించాం. ఉద్యోగులకు 23 నెలల్లో రూ.21 వేల కోట్ల బకాయిలు చెల్లించాం. అప్పులు చేసే వ్యక్తికి, ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టిన వ్యక్తికి సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదు. ఎమ్మార్వో ఆఫీసు, ఆస్పత్రి, మద్యంపై వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టుకు పెట్టారు. యావత్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన వ్యక్తికి రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత ఉందా..? మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలు ఆట ఆడిన వ్యక్తులకు ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను, అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తున్నాం. 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. గత పాలకుల హయాంలో పెట్టుబడి దారులు రాష్ట్రం నుంచి పారిపోయారు. మళ్లీ ఏపీ బ్రాండ్ పునరుద్ధరించి పెట్టుబడుల్ని, ప్రాజెక్టుల్ని సాధిస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నాం. వివిధ పారిశ్రామిక పాలసీల ద్వారా పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కల్పించాం... అందుకే పెట్టుబడులు వస్తున్నాయి. కేవలం 36 రోజుల్లోనే రాయలసీమలోని పుట్టపర్తికి 5వ జనరేషన్ ఫైటర్ జెట్ యుద్ధ విమాన ప్రాజెక్టుకు అనుమతులిచ్చాం. రాయలసీమ ఇక హార్టీ కల్చర్ హబ్. ఇక్కడికే స్పేస్, డ్రోన్, డిఫెన్సు పరిశ్రమలు వస్తున్నాయి. తిరుపతి జిల్లాలో రాయల్ ఎన్ ఫీల్డ్ బుల్లెట్ తయారీ పరిశ్రమ ఏర్పాటు అవుతోంది. కర్నూలు జిల్లా జొన్నగిరిలో బంగారు గని నుంచి తవ్వకాలు ప్రారంభం అవుతాయి. గత పాలకులు చేసిన విధ్వంసం నుంచి ఇప్పుడు రాష్ట్రాన్ని నిలబడుతున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ అందించాం. ఏపీని అగ్రస్థానంలో... అందరికీ ఆదర్శంగా నిలిపేందుకు అంతా కలిసి కృషి చేయాలి."అని సీఎం చంద్రబాబు సూచించారు.

**అభివృద్ధి చేస్తుంటే... అడుగడుగునా అడ్డుకుంటున్నారు**

"రాయలసీమ ప్రాంతంలోని వివిధ ఖనిజాల ద్వారా వేర్వేరు పరిశ్రమలు వస్తాయి. 100 రోజుల్లోనే హంద్రీ-నీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తెచ్చాం. కల్యాణి డ్యామ్ కూడా పూర్తి చేసి శ్రీశైలం మల్లన్న నుంచి తిరుపతి వెంకన్న వద్దకు నీళ్లు తెస్తాం. గత పాలకులు తిరుమల ప్రసాదాన్ని కల్తీ చేసి అపవిత్రం చేశారు. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి పట్ల అపచారం చేసి మన అందరి మనోభావాలను దెబ్బతీసేలా గొడ్డలి పార్టీ ప్రవర్తించింది. తిరుమల జోలికి బ్రిటీషర్లు కూడా వెళ్లలేదు. కానీ గొడ్డలి పార్టీ ఆ దుర్మార్గం చేసింది. ప్రజలకు న్యాయం చేయాలన్నదే జనసేన, టీడీపీ, బీజేపీ పార్టీల లక్ష్యం. విశాఖకు, గూగుల్, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి ఐటీ కంపెనీలు వస్తే, అమరావతికి క్వాంటం వ్యాలీ వస్తోంది. ఏపీకి పరిశ్రమలు రావాలి... మన రాష్ట్రం పురోగతి సాధించాలి. మన యువతకు ఉద్యోగాలు రావాలి. అందుకే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను కూడా మన యువతకు కల్పిస్తున్నాం. అడ్డగోలుగా జిల్లాలను విభజించారు. దానిని సరిచేసి మార్కాపురం, మదనపల్లె, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేశాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రీసర్వే ప్రక్రియ ద్వారా భూ వివాదాలకు చెక్ చెబుతున్నాం. భూ రికార్డులను ప్రక్షాళన చేసేలా కార్యక్రమం చేపడుతున్నాం. దశాబ్దాలుగా వివాదంలో ఉన్న శెట్టిపల్లి గ్రామంలో భూ వివాదాలకు చెక్ పెట్టాం. చెత్త పన్ను రద్దు చేయటంతో పాటు రాష్ట్రంలో చెత్తను, పరిపాలనలో చెత్తను కూడా తొలగిస్తున్నాం. పరిపాలనకు అడ్డంకులు కల్పించే కొన్ని పాత చట్టాలను రద్దు చేసి పాలనా సమర్థత పెంచుతున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. తొలిసారి ట్రూ డౌన్ చేసి విద్యుత్ ఛార్జీలు తగ్గించాం. రూ.4,668 కోట్ల భారాన్ని ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరించింది. విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. 2047 స్వర్ణాంధ్ర దిశగా ఏపీ ముందుకు వెళ్తుంటే గొడ్డలి పార్టీ వెనక్కు లాగే ప్రయత్నం చేస్తోంది. పూర్తి పారదర్శకతతో నిర్ణయాలు తీసుకుంటుంటే లేని పోని దుష్ప్రచారం ఆ పార్టీ చేస్తోంది. గొడ్డలి పార్టీ ఫేక్ న్యూస్ తో విష ప్రచారాలు చేస్తోంది. మద్య నిషేధం చేసి ఓటు అడుగుతానన్న వ్యక్తి ఏం చేశారో అందరికీ తెలుసు. జే బ్రాండ్లతో ప్రజారోగ్యాన్ని దెబ్బతీశారు. మహిళల మంగళసూత్రాలు తెంచారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పి అధికారంలో ఎన్ని వారాలు ఉన్నారో అందరికీ తెలుసు. జాబ్ క్యాలెండర్ అని ఘనంగా ప్రకటించి ఒక్కసారి కూడా విడుదల చేయలేక పోయింది గొడ్డలి పార్టీ. అమరావతిపై ఊసరవెల్లి రాజకీయాలు చేశారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కల ఆటలాడారు. ఇప్పుడు మావిగన్ అంటున్నారు... అది మావిగనో వాటికనో..? వైసీపీ ఫేక్ న్యూస్ ను నమ్ముకుంటే... మేం ప్రజలను నమ్ముకున్నాం. ఫ్రస్టేషన్ తో గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. కూటమిది పాజిటివ్ పాలిటిక్స్... గొడ్డలి పార్టీది పాయిజన్ పాలిటిక్స్. ప్రజా ప్రభుత్వానికి ప్రజలే ఫస్ట్, దేశం- రాష్ట్రమే కూటమి అజెండా. దేశంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి ఆటోమేటిక్ గా జరుగుతుంది. తాము పెత్తందార్లు కాదు, ప్రజలకు సేవకులమనే విషయాన్ని ప్రతి ఒక్క ఎమ్మెల్యే గుర్తుంచుకోవాలి. ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. రాష్ట్రాభివృద్ధికి ఓ బ్లూ ప్రింట్ మన దగ్గర ఉంది. రెండేళ్ల క్రితం ఇదే రోజు సుపరిపాలనలో ఓ హంబుల్ బిగినింగ్ చేశాం. మేనిఫెస్టో అమలుపై చర్చించడానికి నాతో పాటు ఎన్డీఏ కూటమిలోని ప్రతీ కార్యకర్తా సిద్ధమే. నా దేశం - నా బాధ్యత అనే ఆలోచనతోనే మనం అంతా పని చేయాలి. ప్రజా ప్రభుత్వం అనుక్షణం ప్రజల గురించే ఆలోచిస్తుంది. అభివృద్ధికి, సుపరిపాలనకు పునరంకితం అయ్యేలా సంకల్పం తీసుకుందాం. త్వరలోనే మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించిన ట్రాక్ రికార్డు ప్రజా ప్రభుత్వానిది విధ్వంసం చేసిన రికార్డు గొడ్డలి పార్టీది."అని ముఖ్యమంత్రి దుయ్యబట్టారు.

**దేశానికి దిశా నిర్దేశంలా మోదీ 12 పాలన**

"రాష్ట్రానికి కేంద్రం సహకారం అందిస్తోంది. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా వివిధ అంశాల్లో కేంద్రం అండగా నిలిచింది. ప్రధానిగా నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్నందుకు ఆయనకు అభినందనలు. మోదీ 12 ఏళ్ల పాలన దేశాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించేలా చేసింది.. భవిష్యత్తుకు పునాదులు వేసింది. వరుసగా మూడు సార్లు మోదీకి మద్దతుగా నిలవటం వల్లే దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్తోంది. 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి విముక్తి కల్పించిన నేత ప్రధాని మోదీ. 1.46 లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారులు, 160 ఎయిర్ పోర్టులు నిర్మించారు. చంద్రయాన్, గగన్ యాన్ లాంటి ప్రాజెక్టులు దేశప్రతిష్టను పెంచాయి. ఆపరేషన్ సింధూర్ సైనిక శక్తిని ప్రపంచానికి చాటింది. పశ్చిమాసియాలో యుద్ధంతో రకరకాల ఇబ్బందులు వస్తున్నాయి. ప్రధాని మోదీ చేపట్టిన చర్యల కారణంగా అతి తక్కువ ద్రవ్యోల్బణం కలిగిన దేశంగా భారత్ ఉంది."అని ముఖ్యమంత్రి చెప్పారు.

లిప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందాం: లబ్ధిదారులులి

2 ఏళ్ల పాలన విజయోత్సవ సభ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులు తాము పొందిన లబ్ధిని సభా వేదిక మీద నుంచి వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా తాను పొందిన లబ్ధిని.. తన అనుభవాన్ని ఉష అనే యువతి వివరించారు. ప్రకృతి వ్యవసాయంతో తనకు కలిగిన మేలును చంద్రబాబు అనే రైతు చెప్పారు. తన ఐదుగురు పిల్లలకు తల్లికి వందనం నిధులు తన ఖాతాలో జమ అయ్యాయని.. చక్కగా చదువుకుంటున్నారని తల్లికి వందనం లబ్ధిదారు పులిచర్ల నాగమ్మ సంతోషంగా చెప్పారు. తనకు కూటమి ప్రభుత్వం ఇల్లును ఇచ్చిందని నాగమ్మ సభా వేదికగా వెల్లడించింది. రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. 2 ఏళ్ల కాలంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, ప్రాంతాల వారీగా జరిగిన అభివృద్ధిని అద్దం పట్టేలా వీడియోను రూపొందించారు. కేంద్రం అందించిన సాయాన్ని... ప్రధాని మోదీ అందిస్తోన్న సహకారాన్ని వివరిస్తూ వీడియోను ప్రజెంట్ చేశారు. స్వర్ణాంధ్ర సాధన దిశగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఎలా పని చేస్తున్నారనే విషయాలను క్రోడికరిస్తూ వీడియో రూపకల్పన చేశారు. ఈ సభకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు

## విద్యుత్ చార్జీలపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగన్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థలో సృష్టించిన విధ్వంసాన్ని కేవలం రెండేళ్లలోనే సరిదిద్ది, పట్టాలెక్కించామని పేర్కొన్నారు. గత రెండేళ్లలో విద్యుత్ ఛార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచలేదని... రాబోయే మూడేళ్లలో కూడా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వినియోగదారులపై అదనపు భారం మోపిన 'ట్రూ అప్' విధానానికి స్వస్తి పలికి, చరిత్రలోనే మొదటిసారిగా 'ట్రూ డౌన్' విధానాన్ని తీసుకువచ్చామని తెలిపారు. దీని ద్వారా యూనిట్‌కు 13 పైసల చొప్పున ఛార్జీలను తగ్గించి, ప్రజలకు రూ. 4,498 కోట్ల మేర ఉపశమనం కలిగించామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం తన ఐదేళ్ల కాలంలో ఏకంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని మంత్రి ధ్వజమెత్తారు. సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్లను అందించడానికి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదనను గణనీయంగా పెంచడం ద్వారా, బయటి రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసే ఖరీదైన విద్యుత్ భారాన్ని తగ్గించామన్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా 160 గిగావాట్ల విద్యుత్ సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఆర్‌డీఎస్ఎస్ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని, విద్యుత్ నష్టాలను తగ్గించేందుకు పెద్ద సంఖ్యలో కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వివరించారు.



## మన గొప్ప ఎగుమతి మన ప్రజలే: విశాఖ సదస్సులో లోకేశ్

వికసిత్ భారత్ నిర్మాణం అనే బృహత్ లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని, నైపుణ్యం కలిగిన మానవ వనరులను సృష్టించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సుసంపన్న భవిష్యత్తు కోసం మానవ వనరులపై పెట్టుబడి పెట్టడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన అన్నారు. విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో జరిగిన 'డీజీ 100ఎక్స్ ఏపీ' సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్య, ఆవిష్కరణల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మేధావుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని, అందరి లక్ష్యం ఒక్కటేనని.. అదే బలమైన భారతదేశ నిర్మాణమని పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ప్రపంచం అత్యంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధ (ఏఐ) వంటి సాంకేతికతలు పరిశ్రమలను, ఉద్యోగాలను పునర్నిర్వచిస్తున్నాయని లోకేశ్ అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా అసలైన బలం భూమి, సహజ వనరులు కావని, ప్రతిభ కలిగిన మానవ వనరులేనని నొక్కిచెప్పారు. దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ దేశానికి అత్యుత్తమ ప్రతిభను అందించిందని, చంద్రబాబు గత పదవీకాలాల్లో చేపట్టిన సంస్కరణల ఫలితంగానే నేడు సిలికాన్ వ్యాలీ నుంచి సింగపూర్ వరకు తెలుగువారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. మన గొప్ప ఎగుమతి మన ప్రజలేనని, వారిపై పెట్టుబడి పెట్టడం మనందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. విద్య అంటే కేవలం డిగ్రీ సర్టిఫికేట్ ఇవ్వడం కాదని, జీవితాంతం నేర్చుకునే ప్రక్రియలో ప్రభుత్వం భాగస్వామి కావాలని అన్నారు. అందుకోసం రెండు వారాల్లో "నైపుణ్యం పోర్టల్" ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిన్నటి ఉద్యోగాల కోసం కాకుండా, ఏఐ, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్ వంటి భవిష్యత్ రంగాల కోసం విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని వివరించారు. వ్యక్తిగత ఇష్టంతోనే విద్యాశాఖ బాధ్యతలు ముఖ్యమంత్రి శాఖల కేటాయింపు సమయంలో తాను అడిగి మరీ విద్యాశాఖను తీసుకున్నానని లోకేశ్ ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. చాలామంది వద్దని వారించినా, తదుపరి తరం నాయకులను ప్రేరేపించే అవకాశం విద్య ద్వారానే లభిస్తుందనే బలమైన నమ్మకంతో ఈ బాధ్యతను స్వీకరించానని తెలిపారు. పిల్లలను నేను హృదయపూర్వకంగా ప్రేమిస్తాను...

## అమిత్ షా చెబుతున్న ఈ బియ్యం ప్రత్యేకత ఏంటి?

కింద 80 కోట్ల మందికి ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరాను 2028 డిసెంబర్ వరకు కొనసాగించాలని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. ఈ నిర్ణయం వల్ల కోట్లాది మంది లబ్ధిదారుల ఆరోగ్యం స్థితిగతులు మెరుగుపడతాయని ఆయన సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు. ఏమిటీ ఫోర్టిఫైడ్ బియ్యం? ఫోర్టిఫైడ్ బియ్యం అంటే ప్రత్యేకమైన వంగడం ఏమీ కాదు. మనం రోజూ తినే సాధారణ బియ్యానికే ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి కీలక సూక్ష్మ పోషకాలను జోడిస్తారు. ఈ ప్రక్రియలో బియ్యం గింజలపై పోషకాల పూత పూయడం లేదా పోషకాలతో కూడిన గింజలను సాధారణ బియ్యంలో కలపడం జరుగుతుంది. ఈ బియ్యం రుచి, వాసన, రంగులో సాధారణ బియ్యంలాగే ఉంటాయి. వండినప్పుడు కూడా ఎలాంటి తేడా ఉండదు. ఎందుకింత ప్రాధాన్యం? భారత్‌లో మహిళలు, పిల్లలతో సహా అన్ని వయసుల వారిలో ఐరన్ లోపం వల్ల కలిగే రక్తహీనత (అనీమియా) తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (చీఖీనూ-5) గణాంకాలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దేశంలో చాలా మందికి అన్నమే ప్రధాన ఆహారం. ఇడ్లీ, దోశ, పులావ్, కిచిడీ వంటి ఎన్నో రకాలుగా బియ్యాన్ని ఉపయోగిస్తారు. అందుకే, ప్రజల ఆహారపు అలవాట్లను మార్చకుండా, వారి రోజువారీ భోజనం ద్వారానే పోషకాలను అందించేందుకు ఫోర్టిఫికేషన్ ఒక సులభమైన, సమర్థవంతమైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు ?17,082 కోట్లు కేటాయించింది.

## ఇరాన్‌తో ట్రంప్ ఒప్పందంలో ప్రపంచాన్ని మార్చే 5 కీలక హామీలు?

అమెరికా-ఇరాన్ మధ్య నెలలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. యుద్ధ హెచ్చరికలు, చమురు సరఫరాపై ఆందోళనలు, పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఓ చారిత్రక ఒప్పందం దిశగా చర్చలు జరుగుతున్నాయని త్వరలోనే దీనికి తుది రూపు దక్కవచ్చని వెల్లడించారు. ఈ నేపథ్యంలో బ్లూమ్‌బర్గ్, ఆక్సియోస్ కథనాల ప్రకారం ప్రతిపాదిత అవగాహన ఒప్పందంలో ఐదు కీలక అంశాలు ఉన్నాయి. 1. హర్మూజ్ ఓపెన్ ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతం వాటా ఉన్న హర్మూజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరవడానికి అంగీకరించినట్లు సమాచారం. ఒప్పందం అమల్లోకి వచ్చిన 30 రోజుల్లోపు వాణిజ్య నౌకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా రాకపోకలు సాగేందుకు అనుమతించనుంది. ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఇది భారీ ఊరటనివ్వొచ్చు. 2. ఇరాన్‌పై ఆంక్షల సడలింపు ఇరాన్‌పై విధించిన కొన్ని ఆంక్షలను అమెరికా ఎత్తివేయనుంది. ముఖ్యంగా చమురు ఎగుమతులపై ఉన్న పరిమితులు సడలే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊతం లభించే అవకాశముంది. 3. మరో 60 రోజుల కాల్పుల విరమణ ప్రస్తుతం అమల్లో ఉన్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరో 60 రోజుల పాటు పొడిగించేందుకు ఇరు దేశాలు సిద్ధమైనట్లు సమాచారం. ఈ వ్యవధిలో విస్తృత స్థాయి చర్చలు కొనసాగి శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. 4. అణ్వాయుధాలపై ఇరాన్ హామీ అణ్వాయుధాల అభివృద్ధి దిశగా వెళ్లబోమని ఇరాన్ హామీ ఇవ్వనుంది. అలాగే యురేనియం నిల్వలు, అణు కార్యక్రమ భవిష్యత్తుపై చర్చలకు అంగీకరించనున్నట్లు తెలుస్తోంది. అయితే అణు ఒప్పందానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై ఇంకా ప్రత్యేక చర్చలు జరగాల్సి ఉంది. 5. అమెరికా బలగాల ఉపసంహరణ ఇరాన్ చాలా కాలంగా కోరుతున్న అంశాల్లో ఒకటైన అమెరికా సైనిక బలగాల ఉపసంహరణ కూడా ప్రతిపాదిత ఒప్పందంలో చోటు దక్కినట్లు సమాచారం. ఇరాన్ చుట్టుపక్క ప్రాంతాల నుంచి అమెరికా సైనిక వనరులను తగ్గించేందుకు వాషింగ్టన్ సిద్ధపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచంపై ప్రభావం? ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడంతో పాటు ప్రపంచ చమురు మార్కెట్లలో స్థిరత్వం నెలకొనే అవకాశం ఉంది. హర్మూజ్ జలసంధి తిరిగి పూర్తిస్థాయిలో తెరుచుకోవడం, ఇరాన్‌పై ఆంక్షల సడలింపు వంటి అంశాలు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది

పై ఎలాంటి ఆంక్షలు లేవని, నిబంధనల ప్రకారం ఎవరైనా తమ రాజకీయ కార్యకలాపాలు కొనసాగించవచ్చని తెలిపారు. ఇదే సమయంలో జాతీయ రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేని పరిస్థితిలో నామినేషన్ తిరస్కరించడం ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాల అవకాశాలను పరిమితం చేసేలా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవస్థలు పనిచేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.చ

## మీనాక్షి రాజ్యసభ నామినేషన్ వివాదంపై సిట్ విచారణ జరిపించండి

చేస్తోందని, అదే విధంగా ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిత్వానికి సంబంధించిన వివాదంపైనా సిట్ విచారణ జరపాలని వ్యంగ్యం ప్రదర్శించారు. మీనాక్షి నటరాజన్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌లోనే కొందరు నాయకులు వ్యవహరించి ఉండవచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లింది కూడా కాంగ్రెస్ వర్గాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌లో ఉన్న అంతర్గత విభేదాలు, వర్గపోరాటాలే ఈ పరిస్థితులకు కారణమని పేర్కొన్నారు. పార్టీ ద్రోహులు ఎవరో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుర్తించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరుపై కూడా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఉన్న హైదరాబాద్ నగర సమస్యలను పరిష్కరించకుండా భవిష్యత్ నగరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. తాజాగా కురిసిన వర్షాలతో నగరంలో ఏర్పడిన పరిస్థితులు ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెట్టాయని వ్యాఖ్యానించారు. అలాగే, కేంద్రం తీసుకురానున్న డీలిమిటేషన్ ప్రక్రియపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గేలా నిర్ణయాలు తీసుకుంటే బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## నిరుద్యోగులకు శుభవార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, కాంట్రాక్టు ప్రాతిపదికన 419 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియ జూన్ 13, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా స్టాఫ్ నర్సు పోస్టులతో పాటు 24 ఫార్మసిస్ట్, 86 మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. మొత్తంగా 529 పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమైంది. ఎంపికైన అభ్యర్థులను పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ఖూ=జ), ప్రభుత్వ ఆసుపత్రులు, నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు (చీ×జఖ), జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ల వంటి వివిధ విభాగాలలో నియమించనున్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఈ నియామక ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం (11వ తేదీ) వెలువడిన ఈ ప్రకటన ప్రకారం, అర్హులైన అభ్యర్థులు జూన్ 30, 2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు మరియు ఎంపిక విధానానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లను సందర్శించాలని అధికారులు సూచించారు.

# ఆనంద్ టాకీస్ అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిన ట్రాఫిక్!

● రైల్వే డబుల్ లైన్ పనులు ప్రారంభం.. రోడ్డు కటింగ్ ● నెమ్మదిగా సాగుతున్న వాహనాల రాకపోకలు ● వాహనదారులు అప్రమత్తంగా ఉండాలన్న ట్రాఫిక్ సీఐ






పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నగరంలోని ఆనంద్ టాకీస్ రైల్వే అండర్ బ్రిడ్జి (కింది వంతెన) మార్గంలో ప్రయాణించే వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ సీఐ (జ× ఁత్ఝటటఅఎ) ఒక ప్రకటనలో సూచించారు. రైల్వే డబుల్ లైన్ నిర్మాణ పనుల్లో భాగంగా అండర్ బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో అత్యవసర పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డు కటింగ్ పనులతో అంతరాయం: డబుల్ లైన్ పనుల నిమిత్తం ఆనంద్ టాకీస్ సమీపంలో రోడ్డును కటింగ్ (తవ్వకాలు) చేస్తుండటంతో రహదారి ఇరుకుగా మారింది. దీనివల్ల ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. భారీగా వాహనాలు నిలిచిపోతుండటంతో ట్రాఫిక్ చాలా నెమ్మదిగా కదులుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలి: పనుల దృష్ట్యా వాహనదారులు, ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, ప్రజలు ఈ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులను గమనించాలని పోలీసులు కోరారు. అత్యవసర ప్రయాణాలు ఉన్నవారు సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ సీఐ విజ్ఞప్తి చేశారు.

# ఎరువుల పంపిణీలో ప్రాధాన్యం ఇవ్వాలి





మహానంది, పల్లె వెలుగు రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఉన్న బైసాని ట్రేడర్స్ ఎరువులు, యూరియా విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల పంపిణీకి వినియోగిస్తున్న ఏపీ ఎయిమ్స్ 2.0 (ఉ్రా౯ా×మీా 2.0) ఆన్‌లైన్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రైతులకు ఎరువులు ఎలా పంపిణీ చేస్తున్నారనే అంశంపై వివరాలు తెలుసుకొని, అందుబాటులో ఉన్న యూరియా, డీఏపీ తదితర ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్ రికార్డులను తనిఖీ చేశారు. ముఖ్యంగా స్టాక్ నమోదు, పంపిణీ విధానం, రైతుల వివరాల నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా రైతులకు యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీ జరుగుతోందన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి ఆధార్ కార్డుతో డీలర్ వద్దకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. డీలర్ లాగిన్ అయిన అనంతరం రైతు ఆధార్ నంబర్ నమోదు చేయగా, రైతు మొబైల్ ఫోన్‌కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీ నమోదు చేసిన తర్వాత రైతుకు సంబంధించిన భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటలు, అవసరమైన ఎరువుల వివరాలు స్క్రీన్‌పై ప్రదర్శితమవుతాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన పరిమితి మేరకు రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ ఎరువులు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎరువుల కోసం డీలర్ల వద్దకు వెళ్లే ముందు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) ఇంచార్జ్‌ను సంప్రదించి, ఈ-క్రాప్‌లో నమోదైన పంట వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఒకవేళ పంట మార్పిడి జరిగి ఉంటే, సంబంధిత వివరాలను సవరించి నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఇతర మండలాలు లేదా ఇతర ప్రాంతాల్లోని డీలర్ల వద్ద ఎరువులు పొందాలనుకునే రైతులు ముందుగానే ఆర్ఎస్కే ఇంచార్జ్ ద్వారా సంబంధిత డీలర్ల పేర్లను తమ ఖాతాలో జోడించుకోవాలని సూచించారు. ఆర్ఎస్కే ఇంచార్జ్ ధృవీకరించి ఆమోదించిన పంట వివరాలు మాత్రమే డీలర్ లాగిన్‌లో కనిపిస్తాయని, వివరాలు ఆమోదం పొందని పక్షంలో రైతుల సమాచారం డీలర్‌కు అందుబాటులో ఉండదని పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగిన నిల్వలు అందుబాటులో ఉంచాలని, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు, డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్రెడ్డి, ఏఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిమ్మాపురం మోడల్ స్కూల్లో

# ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మణరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 6, 7, 8, 9వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 6.ఎస్టీ బాలికలు -2, 7. ఓసి జనరల్ -1,8. ఓసి జనరల్ -2, ఎస్సీ జనరల్-1, బి సి ఏ జనరల్ -1,9.ఓసి జనరల్ -1, ఎస్సీ జనరల్-1 ఖాళీలు ఉన్నాయన్నారు. దరఖాస్తుల స్వీకరణ తేదీ ఈ నెల 20 వరకు కొనసాగుతుందన్నారు. 24న ప్రవేశ పరీక్ష, 25న ఎంపికైన విద్యార్థుల జాబితా, 26న సర్టిఫికెట్ల పరిశీలన ప్రవేశాలు ఉంటాయన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా రవాణాను వాడదాం..

# ఇంధనాన్ని పొదుపు చేద్దాం: కలెక్టర్ డా. ఏ. సిరి

● ప్రభుత్వ వాహనం వదిలి, ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన కలెక్టర్, జేసీ

● పత్తికొండ పర్యటనలో ఆదర్శంగా నిలిచిన అధికారులు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరోలి ఇంధన వినియోగాన్ని తగ్గించి, ప్రజా రవాణా వ్యవస్థను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన ఇంధన పొదుపు (ఫ్యూయల్ కన్జర్వేషన్) చర్యల్లో భాగంగా శుక్రవారం ఆమె సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. తన అధికారిక వాహనాన్ని పక్కన పెట్టి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం.. ప్రజా సమస్యల పరిశీలన: 'ఒక్క నెల-ఒక నియోజకవర్గం-నాలుగు పర్యటనలు' కార్యక్రమంలో భాగంగా పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గలి మండలంలో ప్రజా సమస్యల వినతులను స్వీకరించేందుకు కలెక్టర్, జేసీ బయలుదేరారు. ఈ పర్యటన కోసం వారు ఆర్టీసీ బస్సును ఎంచుకున్నారు. సామాన్య ప్రయాణికులతో కలిసి ప్రయాణిస్తూ ఆర్టీసీ బస్సుల ప్రాధాన్యతను చాటిచెప్పారు.

**పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత:** ఈ సందర్భంగా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు, సిబ్బంది, ప్రజలు ఇంధన పొదుపు చర్యల్లో భాగస్వాములు కావాలని కోరారు.

*''సాధ్యమైనంత వరకు వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించి, ఆర్టీసీ బస్సుల వంటి ప్రజా రవాణా వ్యవస్థలను అలవాటు చేసుకోవాలి. మన సొంత రవాణా సంస్థ అయిన ఆర్టీసీని ఆదరించడం ద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా, ప్రభుత్వ సంస్థలు బలోపేతం అవుతాయి."*

*- డా. ఏ. సిరి, జిల్లా కలెక్టర్*

# బాల అకాడమీ విద్యార్థులకు రీకౌంటింగ్

# అనంతరం మరింత మెరుగైన మార్కులు.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. బాల అకాడమీ విజయ గాథలో కొత్త అధ్యాయం రీకౌంటింగ్ లో పెరిగిన మార్పులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో బాల అకాడమీకి చెందిన విద్యార్థులు రీకౌంటింగ్ అనంతరం మరింత మెరుగైన మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. సుమైరా అను విద్యార్థిని గతంలో 587 మార్కులు పొందగా, రీకౌంటింగ్ అనంతరం 591 మార్కులతో బాల అకాడమీలో ప్రథమ స్థానంలో నిలిచింది. అఫ్ష అంజుమ్ అనే విద్యార్థిని కూడా గతంలో 582 మార్కులు పొందగా రీకౌంటింగ్ అనంతరం 589 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. దీంతో వారి మొత్తం మార్కులు పెరిగి మరింత మెరుగైన ఫలితాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాల అకాడమీ ప్రిన్సిపల్ మేడం మాధవి లత మాట్లాడుతూ విద్యార్థుల కృషి ఎప్పటికి వృథా కాదు. రీకౌంటింగ్ ద్వారా వారికి రావలసిన మార్కులు రావడం ఆనందదాయకం ఇది వారి శ్రమకు దక్కిన న్యాయం' అని పేర్కొన్నారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. బాల అకాడమీ విద్యార్థులు ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు'..

# పాణ్యంలో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన

☛సూపర్ సిక్స్ హామీల ప్రతులను దహనం చేసిన కాటసాని రామభూపాల్ రెడ్డి

☛కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ శ్రేణుల నిప్పులు











పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఎన్నికల ముందు యువత, మహిళలు, రైతులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా తుంగలో తొక్కిందని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పాణ్యం నియోజకవర్గంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట వైఎస్సార్‌సీపీ భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది.

**హోరెత్తిన ఐటీసీ సర్కిల్.. భారీ ర్యాలీ:** కాటసాని రామభూపాల్ రెడ్డి నివాసం నుంచి ఐటీసీ సర్కిల్ వరకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించాయి. ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను నిరసిస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఐటీసీ సర్కిల్ పరిసరాలను హోరెత్తించారు. 'సూపర్ సిక్స్' హామీలు కేవలం మాయమాటలే: అనంతరం జరిగిన బహిరంగ సభలో కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించడానికి 'సూపర్ సిక్స్' పేరుతో గొప్పగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. "యువతకు ఉద్యోగాలు లేవు, మహిళలకు ఆర్థిక భరోసా లేదు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేదు. సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలన్నీ కేవలం ఎన్నికల మాయమాటలుగానే మిగిలిపోయాయి. చంద్రబాబు ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు అదే ప్రజలకు వెన్నుపోటు పొడిచారు."

- కాటసాని రామభూపాల్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు

**పథకాల ప్రతుల దహనం:** ప్రభుత్వ నిరంకుశ వైఖరికి, వైఫల్యాలకు నిరసనగా సూపర్ సిక్స్ పథకాల ప్రతులను కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రోడ్డుపైనే దహనం చేసి తమ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. "హామీలు వెంటనే అమలు చేయాలి -- ప్రజలకు న్యాయం చేయాలి" అంటూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిల్పా ర్యాలీకి తరలి వెళ్లిన కార్యకర్తలు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12: చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలకు రెండేళు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నిర్వహించిన ర్యాలీకి బండి ఆత్మకూరు మండలం నుండి కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈర్నపాడు రైతు సంఘం నాయకుడు పిట్టం పెద్ద రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండల రైతు విభాగం జనరల్ సెక్రటరీ సిద్ధ మౌలాలి రెడ్డి, ఎర్రం గోపాల్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు రాగల వెంకటరమణ, తో పాటు పార్నపల్లి, ఏ కోడూరు, సంత జుటూరు, నారాయణపురం, చిన్నదేవలాపురం, గ్రామాలలోని నాయకులతోపాటు కార్యకర్తలు కూడా ర్యాలీలో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లారు. గ్రామాలలో వైసీపీ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొనేందుకు గ్రామాలకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు.

# పాడి పరిశ్రమతోనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి: కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి

## 'విలేజ్ హెర్డ్ ఫర్టిలిటీ రిజిస్టర్' పుస్తకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గ్రామీణ ప్రాంతాలలో పశుసంపదతోనే సుస్థిరాదాయం మరియు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. సిరి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహించనున్న "పశువుల సమూహము పునరుత్పత్తి పుస్తకం" (విలేజ్ హెర్డ్ ఫర్టిలిటీ రిజిస్టర్) ను ఆమె తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాడి ఉన్న ఇంట సిరుల పంట పండుతుందని, రైతులు శాస్త్రీయ పద్ధతులు అవలంబించి అధిక లాభాలు గడించాలని ఆకాంక్షించారు.

**కలెక్టర్ సూచనలు ద ముఖ్యాంశాలు:**

క్రమబద్ధమైన ఈతలు: పాడి రైతులు తమ వద్ద ఉన్న ఆవులు సంవత్సరానికి ఒక ఈత, గేదెలు ప్రతి 15 నెలలకు ఒక ఈత ఈనేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఉత్పాదకత పెంపు: పశువులకు సకాలంలో చూలు కట్టించడం, క్రమబద్ధమైన ఈతల ద్వారానే అధిక పాల ఉత్పత్తి సాధించడం సాధ్యమవుతుంది. శాస్త్రీయ నిర్వహణ: కృత్రిమ గర్భధారణ, గర్భ నిర్ధారణ, సమతుల్య పోషకాహార నిర్వహణ మరియు దూడల సంరక్షణ వంటి చర్యలు పశువుల ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సకాలంలో ఈనే పశువుల నుంచే గరిష్టంగా పాల దిగుబడి వస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సరికొత్త రిజిస్టర్ విధానాన్ని, సాంకేతికతను పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ నూతన సంయుక్త సంచాలకులు (జీశీఱత్ ఐఱతీవచ్శీతీ) డాక్టర్ కే. రాజశేఖర్ గారు పాల్గొని, జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకోబోయే చర్యలను వివరించారు.




# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

## ప్రజా విశ్వాసానికి తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వానికి,

**ఎమ్మిగనూరు, పల్లె వెలుగు జూన్ 12**

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి నిరసనగా "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు. చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు -- ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు", "ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన చంద్రబాబు డౌన్ డౌన్", "మెగా డీఎస్సీ కాదు... దగా డీఎస్సీ", "నిత్యావసర ధరలు పెంచిన ప్రభుత్వం డౌన్ డౌన్", "ప్రశ్నిస్తానన్న పవన్ ఎక్కడ?", "ఇంటింటికి బాండ్లు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం సిగ్గుపడాలి", "ఇసుకాసురుడు చంద్రబాబు", "కళ్యాణలక్ష్మి -- షాదీ తోఫా ఎక్కడ?", "నిరుద్యోగ భృతి ఎక్కడ?", "ఇంటింటికో ఉద్యోగం ఏమైంది?", "ప్రతి మహిళకు రూ.15 వేల హామీ ఏమైంది?",



"రైతులకు గిట్టుబాటు ధరలు ఎక్కడ?" అంటూ నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. అనంతరం జరిగిన సభలో ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో "బాబు షూరిటీ -- భవిష్యత్తుకు గ్యారెంటీ" పేరుతో ఇంటింటికీ బాండ్లు పంచి, సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రతి వర్గాన్నీ మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంటే అది కూటమి ప్రభుత్వమేనని అన్నారు. నిత్యావసర వస్తువులు, విద్యుత్, ఇంధన ధరలను అమాంతం పెంచి




సామాన్య ప్రజల నడ్డి విరిచారని, ప్రతి కుటుంబంపై తీవ్ర ఆర్థిక భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఎరువుల ధరలు పెంచి, కనీస గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. జూన్ నెల వచ్చినా ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసి పెట్టుబడి సాయం అందించాల్సిన ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, బూట్లు అందించలేని దుస్థితి నెలకొందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తిగా విఫలము అయ్యారు అని పేర్కొన్నారు.

# నూనెపల్లె మార్కెట్ యార్డు

## భూమి టీడీపీ కార్యాలయానికి చేసిన కేటాయింపు రద్దు చేయాలి.

### వ్యవసాయ పరిశోధన స్థానంలో ఉన్న కలెక్టరేట్‌ను తక్షణమే తరలించాలి.

**● అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం. ● అఖిలపక్ష సమావేశానికి కూటమి పార్టీలు మరియు ప్రతిపక్ష పార్టీ దుమ్మా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



వ్యవసాయ రంగం మరియు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన రెండు కీలక అంశాలపై చర్చించి ఉమ్మడి కార్యాచరణ రూపొందించేందుకు రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నంద్యాలలోని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కార్యాలయంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడింది.


నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని తెలుగు దేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించడం, అలాగే నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని ఇతర అనువైన ప్రాంతానికి తరలించడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సమావేశానికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ పార్టీలను మరియు వైఎస్సార్‌సీపీని మినహాయించి మిగిలిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మార్కెట్ యార్డులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్న సమయంలో, నూనెపల్లె మార్కెట్ యార్డులోని సుమారు రూ.70 కోట్ల విలువైన రెండు ఎకరాల భూమిని రైతుల ప్రయోజనాల కోసం వినియోగించకుండా రాజకీయ పార్టీకి కేటాయించడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. కేవలం సంవత్సరానికి రూ.1,000 లీజుతో 33 సంవత్సరాల కాలానికి భూమిని కేటాయించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. అదేవిధంగా, నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్ కార్యాలయాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే తరలిస్తామని గతంలో హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీ, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఆ హామీని అమలు చేయకపోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. మరోవైపు పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం రైతు ప్రయోజనాలకు ఉపయోగపడే మార్కెట్ యార్డ్ భూమిని కేటాయించడాన్ని తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వం వెంటనే నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిని తెలుగు దేశం పార్టీకి కేటాయించిన ప్రభుత్వ ఉత్తర్వును రద్దు చేయాలని, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణం నుండి కలెక్టరేట్ కార్యాలయాన్ని తక్షణమే తరలించి పరిశోధన కేంద్రాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధి, మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ కి అఖిలపక్ష వేదిక తరఫున వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు. వినతిపత్రం సమర్పించిన 15 రోజులలోగా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే, ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో సీపీఎం, సీపీఐ, పార్టీ మరియు అనుబంధ రైతు సంఘాల నాయకులు రాజశేఖర్, సామన్న, రామచంద్ర, సుబ్బారెడ్డి, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకుడు చౌడప్ప, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మస్తాన్, చింతలయ్య, ప్రజా సంఘాల నాయకులు అడ్వకేట్ శంకరయ్య, కొండన్న, సత్యనారాయణ గుప్తా, జానయ్య, రైతు సంఘాల నాయకులు బి.కె. మహేశ్వర్ రెడ్డి, నంది రైతు సమాఖ్య మరియు గడివేముల రైతు సంఘం నాయకులు రామ్మోహన్ రెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు ఏర్వ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, మనోజ్, ప్రచార కార్యదర్శి నిట్టూరి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలో అలుపెరుగని యోధుడు..

# బుగ్గ రాముడు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తూ, 38 వార్డ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు 38వ వార్డు వైఎస్సార్ నగర్ టిడిపి ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు నేడు ఆయన పుట్టినరోజు సందర్భంగా వార్డు ప్రజలు అభిమానులు వారికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . **ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అంకితభావం:** స్థానిక 38 వార్డ్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటిని పరిష్కరించడంలో బుగ్గ రాముడు ప్రత్యేక చొరవ చూపుతారు. వార్డు అభివృద్ధిలో ఆయన చూపుతున్న చొరవ స్థానికులకు ఎంతో మేలు చేకూరుస్తోంది. వైఎస్సార్ నగర్ పరిధిలో ఏ చిన్న సమస్య తలెత్తినా, వెంటనే స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ఆయన ప్రత్యేకత. **పార్టీ పటిష్టతలో కీలక పాత్ర:** తెలుగుదేశం పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలను సమన్వయం చేయడంలో బుగ్గ రాముడు కీలక పాత్ర పోషిస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలోనూ తనదైన శైలిలో ముందుండి నడిపిస్తూ, నాయకత్వానికి అండగా ఉంటున్నారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధిలా ఉంటూ, నాయకునిగా తనదైన ముద్ర వేసుకున్నారు. **ఆయన పుట్టినరోజు వేడుకలు:** ఈ సందర్భంగా బుగ్గ రాముడు నివాసం వద్ద అభిమానులు, కార్యకర్తలు సందడి చేస్తున్నారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి, ప్రజలకు ఇంకా పెద్ద ఎత్తున సేవలు అందించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. ఆయన చేపట్టిన ప్రజాసేవ కార్యక్రమాలు, సేవా దృక్పథం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా తాటికొండ బుగ్గ రాముడు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు జన్మదిన వేడుకలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు





తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు ఆయన అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలు ఆయువు ఆరోగ్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపోకోవలని ఆ దేవుడిని మనసారా కోరుకుంటూ రాబోయే రోజుల్లో ఆయన ఉన్నత స్థాయికి చేరుకోవాలని,రాజకీయ పరంగా ఎన్నో ఉన్నత పదవులు అనుభవించాలి అని ఆయన అభిమానులు ఆ దేవుడిని మనసారా వేడుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ వార్డు ప్రజల మధ్యలో ఆయన అభిమానుల మధ్యలో ఈ పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కొరకు మంత్రి వర్యులు ఫరూక్ కుటుంభం కొరకు అహర్నిశలు కృషి చేస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, బుగ్గరాముడు గారి అభిమానులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్సార్ రైతు విభాగం కార్యదర్శిగా మౌలాలి రెడ్డి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12: బండి ఆత్మకూరు మండల వైఎస్ఆర్ పార్టీ రైతు విభాగం మండల ప్రధాన కార్యదర్శిగా సిద్ధం మౌలాలి రెడ్డిని నియమించారు. మౌలాలి రెడ్డిని కార్యదర్శిగా నియమించాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి సిఫారసు చేశారు. తనను ప్రధాన కార్యదర్శిగా నియమించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డికి మౌలాలి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో వైఎస్ఆర్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మౌలాలి రెడ్డి పేర్కొన్నారు.

# నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరునికి వేద పండితులు ప్రదోషకాలంలో విశేష అభిషేకాలు, అర్చనల పూజలను వేదోక్తంగా చేశారు. శుక్రవారం అధిక జ్యేష్ఠ మాస బహుళ త్రయోదశి నంది ప్రదోషం సందర్భంగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో విశేషాభిషేకాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే గణపతిపూజ, ద్రవ్య పూజ పీఠార్చన,గంధం, పలురకాల చూర్ణాలతో అభిషేకించారు.అమెరికా, హైదరాబాద్,అనంతపురం, గుంటూరు, నంద్యాల వాసులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# బాల అకాడమీ విజయ గాథ రీకౌంటింగ్ లో పెరిగిన మార్కులు




నంద్యాల ప్రతినిధి. జూన్ 12 . (పల్లె వెలుగు ):పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో బాల అకాడమీకి చెందిన విద్యార్థులు రీకౌంటింగ్ అనంతరం మరింత మెరుగైన మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. సుమైరా అను విద్యార్థిని గతంలో 587 మార్కులు పొందగా, రీకౌంటింగ్ అనంతరం 591 మార్కులతో బాల అకాడమీలో ప్రథమ స్థానంలో నిలిచింది. అఫ్ష అంజుమ్ అనే విద్యార్థిని కూడా గతంలో 582 మార్కులు పొందగా రీకౌంటింగ్ అనంతరం 589 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.దీంతో వారి మొత్తం మార్కులు పెరిగి మరింత మెరుగైన ఫలితాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాల అకాడమీ ప్రిన్సిపల్ మాధవి లత మాట్లాడుతూ'విద్యార్థుల కృషి ఎప్పటికి వృధా కాదు. రీకౌంటింగ్ ద్వారా వారికి రావలసిన మార్కులు రావడం ఆనందదాయకం ఇది వారి శ్రమకు దక్కిన న్యాయం' అని పేర్కొన్నారు. విద్యార్థుల విజయంపై ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. బాల అకాడమీ విద్యార్థులు ప్రతిభతో పాటు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# నంద్యాలలో ఏ 1 ఇన్ఫోటెక్ ఇంటర్నేషనల్ టూరిజం కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని చాంద్ బాడ నందలి బదర్ మసీదు సమీపంలో న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఏ1 ఇన్ఫోటెక్ ఇంటర్నేషనల్ టూరిజం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి




ఫిరోజ్, మైనార్టీ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మనియార్ ఖలీల్, సౌత్ ఇండియా హజ్, ఉమ్రా అసోసియేషన్ చైర్మన్ సుల్తాన్, అధ్యక్షులు ఫయాజ్, కోశాధికారి అబ్దుల్ సలాం, జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ఇమాముల మరియు ఉలేమాల సంఘం అధ్యక్షులు అబ్దుల్ హాది సయీది, మౌలానా ఇద్రిస్, మౌలానా హుసేన్, హాఫిజ్ షరీఫ్, ముఫ్తి ఖలీల్ హుసేన్, షేక్ టైలర్ మౌలాలి, మౌలానా మహబూబ్ పీరా, టిడిపి వార్డు ఇంచార్జ్ కట్టెల ఆఫజల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఏ1 ఇన్ఫోటెక్ ఇంటర్నేషనల్ టూరిజం అధినేత మౌలానా ఇలియాస్ హనఫీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. ముస్లింలు పవిత్రంగా భావించే మక్కా యాత్రను నిర్వహించడం, అందులో అనుభవజ్ఞులైన మౌలానాలచే ఈ కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామమని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. ఏ1 ఇన్ఫోటెక్ ఇంటర్నేషనల్ టూరిజం అధినేత మౌలానా ఇలియాస్ హనఫీ మాట్లాడుతూ మక్కా యాత్రను పారదర్శకంగా నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ మా ట్రావెల్స్ తరఫున ఉమ్రా యాత్రలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. **జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం** జమాతుల్ ఉలేమా వల్ అయిమ్మ ఫౌండేషన్ కార్యాలయాన్ని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మనియార్ ఖలీల్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, మౌలానాలు, హాఫిజ్ లు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ పై అవగాహన కార్యక్రమం.





ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని పట్టణంలో, ఆదోని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో యువ నాయకులు సిద్ధార్థ నాయుడు 1,2,3,4 క్లస్టర్ల పరిధిలోని యూనిట్ సభ్యులు మరియు బూత్ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభంకానున్న సర్ ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ కార్యక్రమంపై సమగ్ర అవగాహన కల్పించారు ముఖ్యంగా ఆన్లైన్ ద్వారా ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ ఎలా చేసుకోవాలి, వివరాలను ఎలా నమోదు చేయాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై క్లస్టర్ సభ్యులకు మరియు బూత్ కన్వీనర్లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.అలాగే ప్రతి కార్యకర్త పార్టీ సూచించిన విధంగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకొని పనిచేయాలని చెప్పారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం : ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు

- అన్ని విభాగాల అధిపతులతో (నూణం) కీలక సమీక్షా సమావేశం
- మందులు, పరీక్షలు బయటకు రాస్తే కఠిన చర్యలు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆసుపత్రి ప్రాంగణంలో అన్ని విభాగాల అధిపతులతో (నూణం) ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న సేవలు, సాంకేతిక లోపాలు, సిబ్బంది పనితీరుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:

**కీలక నిర్ణయాలు - ఆదేశాలు:**

మందులు బయటకు రాయొద్దు: రోగులకు అవసరమైన మందులను, వైద్య పరీక్షల శాంపిల్స్‌ను అనవసరంగా బయటకు రాయకూడదు. ఒకవేళ ఏదైనా అత్యవసర పరిస్థితిలో మందులు బయటికి రాయాల్సి వస్తే, ఆ విషయాన్ని తప్పనిసరిగా ముందే తన దృష్టికి తీసుకురావాలి. ఈ-హాస్పిటల్ రేటింగ్ పెంచాలి: 'నెక్స్ట్ జెన్ ఈ-హాస్పిటల్' వెబ్‌సైట్‌లో పలు విభాగాల పనితీరు శాతం తక్కువగా ఉండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. పీజీలు, ఇంటర్న్‌లకు దీనిపై ప్రత్యేక అవగాహన కల్పించి ఆన్‌లైన్ పనితీరు శాతాన్ని తక్షణమే మెరుగుపరచాలని సూచించారు. ఓపీ సమయాలు పాటించాలి: అన్ని విభాగాలు నిర్దేశిత ఓపీ (వ్రా) సమయాలను ఖచ్చితంగా పాటించాలి. సమయపాలన విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు.

అవినీతిపై ఉక్కుపాదం: ఆసుపత్రిలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది ఎవరైనా రోగుల నుండి లేదా వారి బంధువుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత: ఆసుపత్రిలో శానిటేషన్ బిన్స్ లేదా బయో మెడికల్ వేస్ట్ కవర్ల కొరత ఎక్కడైనా ఉంటే తక్షణమే సమాచారం అందించి, కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి సేవల నాణ్యతను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గారితో పాటు ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్లు, వివిధ విభాగాల అధిపతులు, ముఖ్య వైద్యులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.

- పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే).
- స్వయంగా సిబ్బంది అర్జీలను స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఎస్పీ ఆదేశం.




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నంద్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్ ఐపీఎస్ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది, హోంగార్డులు హాజరై, తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ గారికి విన్నవించుకున్నారు. సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించిన జిల్లా ఎస్పీ గారు, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యలపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి భరోసా కల్పించారు. అంతేకాకుండా, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులను ఎస్పీ అక్కడికక్కడే ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ మాట్లాడుతూ ?"నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమయ్యే పోలీసు సిబ్బంది మానసిక ప్రశాంతత, వారి సంక్షేమం మాకు ముఖ్యం. 'పోలీస్ వెల్ఫేర్ డే' ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకుని పరిష్కరిస్తున్నాం. విధుల్లో సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి సమస్యలను తొలగించడం ద్వారా, వారు ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేలా చేయడమే మా ప్రధాన లక్ష్యం." ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 32వ స్వర్ణ వార్డును పరిశీలించిన కలెక్టర్ జి. రాజకుమారి.

**స్వర్ణ వార్డు సేవలపై సమీక్ష.. ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం.**

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి.
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.





ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం నంద్యాల పట్టణంలోని 32వ స్వర్ణవార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్వర్ణ వార్డులో అందిస్తున్న వివిధ పౌర సేవలు, ప్రజల నుండి స్వీకరిస్తున్న దరఖాస్తుల పరిష్కార విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.

స్వర్ణవార్డులో ప్రజలకు అందుబాటులో ఉన్న సేవల వివరాలు, సంక్షేమ పథకాల అమలు తీరు, ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వ్యవస్థపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఆశ్రయిస్తున్నందున ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణవార్డు పరిధిలోని కుటుంబాల వివరాలు, పథకాల అర్హతలు, సేవల డెలివరీ స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని నవీకరించాలని సూచించారు. స్వర్ణవార్డులో నిర్వహిస్తున్న రికార్డులు, ఫైళ్ల నిర్వహణ, కార్యాలయ పరిశుభ్రత, ప్రజలకు అందుబాటులో ఉంచిన సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణ వార్డుకు వచ్చిన పలువురు స్థానికులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ద్వారానే చేరుతున్నందున ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

## నంద్యాలలో... వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన.. భారీర్యాలీ...

# కదం తొక్కిన వైసీపీ శ్రేణులు.



**రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని, ప్రజలకు అండగా.. వైసీపీ.**

- **కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజం.**
- **మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి.**
- **డా. వైఎస్సార్ విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్ఠిస్తాం.. శిల్పా రవిరెడ్డి సవాల్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.







నంద్యాలలో కూటమి ప్రభుత్వ వైఖరిపై వైఎస్సార్సీపీ పోరుబాట పట్టింది. చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను, రైతులను, యువతను వంచించి రెండేళ్లు పూర్తయిందంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పిలుపు మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట ఈ నిరసన కార్యక్రమం మిన్నంటింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కార్యాలయం నుండి శ్రీనివాస సెంటర్ వరకు వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ మోసాలకు నిరసనగా నాయకులు ఎడ్లబండ్లు ఎక్కి, గాడిదలపై పచ్చ గుడ్డలు కప్పి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, వైసీపీ నంద్యాల, గోస్పాడు మండలాల అధ్యక్షులు బసవేశ్వరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు ప్రహల్లాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నంద్యాల నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్ లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు నిప్పులు చెరిగారు....అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు, తల్లికి వందన కింద 15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు లబ్ధిదారులను కుదించి ప్రజలను వంచించారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర ఇచ్చి పంటలు కొనుగోలు చేస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియా, సాగునీరు అందక రోడెక్కి నిరసనలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద 20 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని.. అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తెరలేపారని విమర్శించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అవినీతిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

***డా. వైఎస్సార్ విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్ఠిస్తాం: శిల్పా రవిరెడ్డి సవాల్....నంద్యాల శ్రీనివాస సెంటర్లో డా. వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై శిల్పా రవిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి విధ్వంసాలు కూటమి ప్రభుత్వంలోనే జరగడం శోచనీయమన్నారు.***

"విగ్రహ విధ్వంసం జరిగిన చోటే.. నంద్యాల ప్రజల సాక్షిగా డా. వైఎస్సార్ కాంస్య విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి తీరుతా. ఎవరైనా అడ్డుకుంటే ఊరుకునేది లేదు. ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోతే నా సొంత ఖర్చులతోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సవాల్ చేశారు. అధికార బలంతో వైఎస్సార్ కళ్యాణ మండపం, శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ దుకాణాలను లాక్కున్నారని.. శిల్పా సేవా కార్యక్రమాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇస్తామన్న 5 సెంట్ల ఇళ్ల స్థలాల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని, కార్యకర్తలు ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

*అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతా రెడ్డి కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేదని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారని, ప్రధానంగా రైతులు, యువత, మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని, ప్రజలకు వైసీపీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ భలోపేతానికి అహర్నిషలు పనిచేయాలని రాన్ను రోజుల్లో వైసీపీ అధికారం చేపట్టడం జరుగుతుందని భరోసానిచ్చారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రజలకు చేసిన వెన్నుపోటును విస్తృతంగా ప్రచారం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు.*

# పద్మావతి ఏజెన్సీ అక్రమాలపై చర్యలు తీసుకోండి..

**తొలగించిన 13 మంది శానిటేషన్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి ప్రాణాలు పణంగా పెట్టి సేవలందిస్తున్న 13 మంది మెడికల్ శానిటేషన్ కార్మికులను అన్యాయంగా విధుల్లోంచి తొలగించడాన్ని నిరసిస్తూ చేపట్టిన కార్మికుల దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం నంద్యాల ప్రభుత్వాసుపత్రి వద్ద జరుగుతున్న ఈ దీక్షలకు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారెడ్డి, సోమన్న, అలాగే ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్ లు హాజరై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఏపీ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఢ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసులు ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాయలసీమ జోన్-3 లో పద్మావతి మెడికల్ ఏజెన్సీ కార్మికుల పట్ల నిరంకుశంగా, అనాగరికంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేవలం 50 సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యాయనే వంకతో, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా 13 మంది శానిటేషన్ కార్మికులను అనాలోచితంగా, ఏకపక్షంగా తొలగించడం దుర్మార్గమన్నారు. పద్మావతి ఏజెన్సీ చేస్తున్న అక్రమాలపై 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' (గ్రీవెన్స్) లో ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికార యంత్రాంగం స్పందించకపోవడం దారుణమన్నారు. కొందరు అధికారుల అండ చూసుకునే ఏజెన్సీ నిర్వాహకులు శ్రమజీవుల పొట్ట గొడుతున్నారని ఆరోపించారు.
తొలగించిన 13 మంది మెడికల్ శానిటేషన్ కార్మికులను ఎటువంటి నిబంధనలు లేకుండా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులకు రావాల్సిన 6 నెలల బకాయి జీతాలను పద్మావతి మెడికల్ ఏజెన్సీనే వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే శానిటేషన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు, చట్టబద్ధంగా రావలసిన ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. తొలగించిన శానిటేషన్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునేంత వరకు, బాధితులకు న్యాయం జరిగే వరకు ఏఐటీయూసీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు, ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులైన శానిటేషన్ కార్మికులు సుశీలమ్మ, తులశమ్మ, రాజమ్మ, సులోచన, సునీత, వెంకటేశ్వరమ్మ, నాగేశ్వరమ్మలతో పాటు పలువురు కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

- **ప్రజలకు చేరువైన ప్రభుత్వ విజయాలను విస్తృతంగా చాటాలి.**
- **జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం టేక్కే మార్కెట్ యార్డులో ఈ నెల 17వ తేదీన జరగనున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ వెంట నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, మున్సిపల్ కమీషనర్ శేషన్న, సిపిఓ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17వ తేదీన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను పూర్తిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అదే విధంగా సభా ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ఎల్ఈడి స్క్రీన్లు, వైద్య శిబిరాలు, రవాణా సదుపాయాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# దేశ సేవకి అవకాశం దొరికింది.



మహానంది, పల్లె వెలుగు దేశానికి సేవలు అందించడానికి అవకాశం దొరకడం పూర్వజన్మ సుకృతం అని ఎస్.జి. బషీర్ బాషా తెలిపాడు. ఇటీవల జరిగిన ఆర్మీ నియామక ప్రక్రియలో మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన ఎస్.జి. బషీర్ బాషా భారత ఆర్మీ జీడీ జనరల్ డ్యూటీ విభాగానికి ఎంపికయ్యాడు. ఎస్.జి. అబ్దుల్ వహాబ్ కుమారుడైన బషీర్ బాషా చిన్ననాటి నుంచే దేశ సేవ చేయాలనే లక్ష్యంతో కృషి చేసి ఆర్మీ నియామక ప్రక్రియలో పాల్గొని అర్హత సాధించినట్లు తెలిపాడు. ఆయన ఎంపికైనట్లు అధికారికంగా తెలియడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు బషీర్ బాషాను అభినందిస్తూ దేశ సేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ వీరేష్ నాయుడు జన్మదిన వేడుకలు

**పచ్చని పంట పొలాల్లో జన్మదిన వేడుకలు.**



ఆదోని (పల్లె వెలుగు): ఆదోని ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ వీరేష్ నాయుడు జన్మదినం పురస్కరించుకొని మిత్రులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. శుక్రవారం ఆదోని మండల పరిధిలోని జాలమంచి గ్రామంలో నాగరాజ్ పంట పొలాలలో వీరేష్ నాయుడు జన్మదిన వేడుకలను మిత్రులు విరుపాక్షి రెడ్డి, తెలుగుదేశం రాష్ట్ర బీసీ సాధికార ప్రతినిధి చాగి మల్లికార్జున్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగేంద్ర, జీకే క్లినిక్ అధినేత జీకే వీరేష్, జాలమంచి గ్రామ నివాసి తిక్కయ్య, పెద్ద తుంబలం రామ్మూర్తి, టిడిపి నాయకుడు శుక్రవారం పేట శివ, నెట్టేకల్ వీరారెడ్డిల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా వీరేష్ నాయుడు జన్మదిన పురస్కరించుకుని ఆయనకు మిత్రులు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చాగి మల్లికార్జున రెడ్డి, మహేష్ యాదవ్ మాట్లాడుతూ తమ మిత్రుడు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వాళ్ళు తెలిపారు. ఇలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వీరేష్ కలకాలం వర్ధిల్లాలని వారందరూ దీవించారు.

# ఘనంగా ఏసీ శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.

## శ్రీకాంత్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు.







ఆదోని (పల్లె వెలుగు): ఆదోని రాయల సీమ ముద్దు బిడ్డ అయిన గౌ " ఏసీ శ్రీకాంత్ రెడ్డి మరియు (మాజీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి)పుట్టిన రోజు వేడుకలు శ్రీకాంత్ రెడ్డి యువ సేన అభిమానులు నిర్వహించడం జరిగింది. మొదట ఆదోని ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ మహాయోగి లక్ష్మమవ్వ దేవాలయం లో పూజా కార్యక్రమాలు అలాగే అల్పాహారం వితరణ చేయడం జరిగింది. ఆదోని మాతా శిశు హాస్పిటల్ లో బ్రెడ్ ఇంకా పండ్లు ఇవ్వడం జరిగింది తరువాత శ్రీనివాస భవన్ దగ్గర ఉన్న క్యాంటీన్ నందు కేక్ కట్ చేసి మధ్యాహ్నం భోజనం వితరణ ఉచితంగా నిర్వహించడం జరిగింది. అలాగే స్వగ్రామం బసపురం గ్రామం నందు కేక్ కట్ చేసి అన్నా దాన వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో అభిమానులు కన్నె జగదీష్, గంగి రెడ్డి నటరాజ్ స్వామి, రాఘవేంద్ర రెడ్డి, విష్ణు రెడ్డి, పాడేగల్ ఈరన్న యం డి నందీష్ కుమార్ స్వామి కడితోట్ల శేఖర్, విజయ్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

మహానంది, పల్లె వెలుగు మహానందితో పాటు పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను



దొంగతనం చేసిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీన మహానంది దేవస్థానం వెనుకవైపు గేట్ వద్ద నిలిపిన పల్సర్, హెచ్ఎఫ్ డీలక్స్ రెండు ద్విచక్రవాహనాలను మారుతాలతో స్టార్ట్ చేసి దొంగలించినట్లుగా తెలిపారు. ఇందులో గుర్తించిన ముద్దాయిలు నంద్యాల పట్టణంలోని ఎంఎస్ నగర్ కు చెందిన పాలీ గోపీనాయక్, కర్నూలు పట్టణం షరీన్ నగర్ (ప్రస్తుతం ఎన్జీవో కాలనీకి చెందిన మేనుగా రాజు, నంద్యాల పట్టణం దేవనగర్లోని నాగులకట్ట దగ్గర ఉన్న షేక్ సాబిర్ హుస్సేన్, డోన్ మండలం చిన్న మల్కాపురానికి చెందిన దొడ్డగాళ్ల ప్రకాష్ ప్రస్తుతం గోస్పాడు మండలం యాళ్లూరులో నివసిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. వీరిని శుక్రవారం నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారిలోని నందిపల్లెమెట్ట వద్ద బైక్ చోరీలో అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ముద్దాయిలను మరింత లోతుగా విచారించగా నంద్యాల త్రీటౌన్ స్టేషన్ పరిధిలో ఒక మోటర్ సైకిల్ కేసు, ఆళ్లగడ్డ పట్టణం పరిధిలోని మరో కేసులో ఒక మోటర్ సైకిలు చోరీ చేసినట్లుగా ఒప్పుకున్నారన్నారు. రికవరీ చేసిన నాలుగు ద్విచక్రవాహనాల విలువ రూ.2.70 లక్షలు ఉంటుందన్నారు. ఈ నలుగురు నిందితులు తాగుడుతోపాటు ఇతర వ్యవసనాలకు అలవాటుపడి తప్పుదారిలో నడుస్తూ దొంగతనాలకు పాల్పడినట్లుగా వివరించారు. త్వరితగతిన ద్విచక్ర వాహనాలను రికవరీ చేయడంతో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, నంద్యాల సబ్ డివిజన్ అధికారిని మంద జావలి ఆల్ఫోన్స్, పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించారని ఎస్ఐ తెలిపారు. ఈ సమావేశంలో నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# పునఃప్రారంభమైన ప్రభుత్వ పాఠశాలలు

## విద్యార్థులకుపుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు



బేతంచర్ల జూన్ 12 ( పల్లె వెలుగు ప్రతినిధి) బేతంచెర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు వేసవి సెలవుల అనంతరం శుక్రవారం నుంచి తిరిగి పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవులు తర్వాత పాఠశాలకు వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు, చిరునవ్వులతో ఘనంగా స్వాగతించారు.
పట్టణంలోని ప్రభుత్వ మెయిన్ స్కూల్లో హెచ్ఎం పాపారాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు దానమయ్య, రమణతో పాటు సిబ్బంది అందరూ పాల్గొని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పూలగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కొత్త దుస్తులు, పుస్తకాలు, బ్యాగులతో సిద్ధం చేసి ఉత్సాహంగా పాఠశాలకు తీసుకువచ్చారు. పిల్లల ముఖాల్లో కనిపించిన ఆనందం, ఉత్సాహం పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంగా మార్చాయి. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం గురించి దిశానిర్దేశం చేసి, క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా తమ తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలు ప్రారంభించారు.
సెలవుల తర్వాత మళ్లీ స్నేహితులను, ఉపాధ్యాయులను కలవడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కూడా ఈ సంవత్సరం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థానాల్లో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# నిత్యం యోగాతో ఆరోగ్యం: కలెక్టర్









మహానంది, పల్లె వెలుగు యోగా ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని, ప్రతిరోజు, యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని నంద్యాల కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది పుణ్యక్షేత్రంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర 2026 కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ..యోగా అంటే కేవలం ఆసనాలు మాత్రమే కాదని,జీవన విధానంలో ఒక భాగం అన్నారు. నిత్యం 30నుంచి45 నిమిషాలు యోగా చేయడం వల్ల ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పొందుతారు అన్నారు. 21 తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గ్రామ, జిల్లాస్థాయి వరకు లక్ష మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సందర్భంగా యోగా ప్రదర్శన ఇచ్చిన మహిళా బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. యోగా శిక్షణ అందించిన రమ్యతో పాటు ప్రదర్శనలో పాల్గొన్న ఐదుగురు సభ్యులు మహిళలే కావడం విశేషమని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచిన వందితను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వర్షం కురుస్తున్నప్పటికీ ఉదయం నుంచే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్డీవో, మహానంది దేవస్థానం ఈఓ, జిల్లా యంత్రాంగం, వైద్య బృందాలకు, ఈ కార్యక్రమ విజయవంతానికి నాయకత్వం వహించిన జాయింట్ కలెక్టర్ కు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం యోగా గురువులు బిక్షమయ్య గురూజీ, దామోదర్ రెడ్డి గురిజీల ఆధ్వర్యంలో ప్రజలచే యోగ ఆసనాలు చేయించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆర్డిఓ చల్లా విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీఈవో జనార్దన్ రెడ్డి, ఐసిడిఏసి పిడి లీలావతి, తహసిల్దార్ రమాదేవి, ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే పునాది:కలెక్టర్







మహానంది, పల్లె వెలుగు విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. కొత్త విద్యా సంవత్సరానికి హాజరైన విద్యార్థులకు పుష్పాలు అందజేసి ఆప్యాయంగా స్వాగతం పలికారు. విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యా వాతావరణం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణ, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. కిచెన్ షెడ్‌ను సందర్శించి పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు.అలాగే పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. తాగునీటి వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఆర్.ఓ. ప్లాంట్‌ను సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నందుకు సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని పారిశుద్ధ్య సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణ విశాలంగా ఉండటంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటి హరిత వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ విద్యపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో ఆరవ తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థులకు గులాబీ పువ్వులు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించాల్సిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను ఎలాంటి జాప్యం లేకుండా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కిట్లలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, బెల్ట్‌లు, షూస్ తదితర విద్యా సామగ్రి విద్యార్థులకు అందజేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రెడ్డి, విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డోన్‌లో 'వెన్నుపోటుకు రెండేళ్లు'.. కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి బుగ్గన ధ్వజం




పల్లె వెలుగు -డోన్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డోన్ పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

### హామీల పేరుతో నట్టేట ముంచారు.

?ఈ సందర్భంగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇంటింటికి తిరిగి అక్క, వదిన, బావ అని వరసలు కలిపి, 'సూపర్ సిక్స్' పథకాలంటూ నమ్మించి ప్రజలను నట్టేట ముంచారని మండిపడ్డారు. కూటమి నాయకులు ఇప్పుడు బయటకు వస్తే ప్రజలు పళ్ళు రాలగొట్టే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. రెండేళ్లు గడిచినప్పటికీ కొత్త పెన్షన్లు ఇవ్వడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్పలేకపోయారని, కానీ ప్రజలు చంద్రబాబు చెప్పిన అబద్ధాలను నమ్మి మోసపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### ?అభివృద్ధి పనులకు కూటమి బ్రేకులు

?డోన్ పట్టణంలో దశాబ్దాలుగా రైల్వే గేట్ల వల్ల ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులను గమనించి, గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైల్వే అధికారులతో చర్చలు జరిపి, ఎంతో కృషి చేసి రైల్వే అండర్ పాస్ పనులను శాంక్షన్ చేయించామని బుగ్గన గుర్తుచేశారు. తాము పనులకు శంకుస్థాపన కూడా చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టర్లను పనులు చేయనివ్వకుండా, తమకు సంబంధించిన వారితో కోర్టుల్లో కేసులు వేయించి ప్రజల ఇబ్బందులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. చివరికి దేవాలయాల అభివృద్ధి పనులను కూడా నిలిపివేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు.రైతులను,పిల్లలను, ఆడవాళ్లను, వృద్ధులను.. అందరికీ పథకాలు ఇస్తామని నమ్మించి మోసం చేసినందుకా ఇది మంచి ప్రభుత్వం? ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరవకపోతే రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

### రాబోయేది జగనన్న ప్రభుత్వమే

?రాబోయే కాలంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమేనని, జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా అది '2.0 కార్యకర్తల ప్రభుత్వం' అవుతుందని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు అధైర్యపడకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.
?ఈ కార్యక్రమంలో శ్రీరాములు, సప్త శైల రాజేష్ , రాజశేఖర్,అక్బర్ బాషా, మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బోరెడ్డి కృష్ణారెడ్డి, పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బోరా మల్లి, నిజాముద్దీన్, మస్తాన్ ఖాన్, కొండయ్య, బోరెడ్డి రఘు, రాము, రజని,జింకల అంజి, పెద్దిరాజు, రామ్మూర్తి నాగరాజు పాల్గొన్నారు.



# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు.

**● కూటమి ప్రభుత్వం అసమర్థ పాలన. ● వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ. ● ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలం. ● వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి.**




ఆదోని (పల్లె వెలుగు): కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఆదోని నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసి మోసం చేసిందని నిరసిస్తూ ఈరోజు ఆదోని నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు వై. సాయి ప్రసాద్ రెడ్డి పిలుపు మేరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు



పాల్గొని కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ఎన్నికల సమయంలో గొప్పగా ప్రచారం చేసిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం, మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, పేద మరియు మధ్య తరగతి కుటుంబాలు తీవ్ర నిరాశకు గురయ్యేలా ప్రభుత్వం వ్యవహరించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం, సంక్షేమ పథకాలను నిర్లక్ష్యం చేయడం, అభివృద్ధి పనులను పక్కన పెట్టడం, రాష్ట్రవ్యాప్తంగా అనేక రంగాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొల్పడం కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని ఈ సందర్భంగా వై. సాయి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో వైఫల్యం, పెరుగుతున్న ప్రజా సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో నిర్లక్ష్యం, రైతులకు సరైన మద్దతు లేకపోవడం, మహిళలకు ప్రకటించిన పథకాల అమలులో జాప్యం వంటి అనేక అంశాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షలను



విస్మరించి పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ ర్యాలీ ద్వారా ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు “ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి”, “సూపర్ సిక్స్ హామీలను వెంటనే నెరవేర్చాలి”, “ప్రజా వ్యతిరేక విధానాలను నిలిపివేయాలి” అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ప్రజల కోసం, వారి హక్కుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించిన ఏపీ మోడల్ స్కూల్... ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరరావు.



రుద్రవరం. పల్లె వెలుగు: ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఏ. థమీమ్ అన్సారియా, ఐఏఎస్ ఆదేశాల మేరకు, జాయింట్ డైరెక్టర్ (ఏపీ ఎంఎస్ ) తెహిర్ సుల్తానా మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ మోడల్ పాఠశాలల్లో పాఠశాలల పునఃప్రారంభ దినోత్సవాన్ని పురస్కరించుకుని విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం లో 6వ తరగతి నూతన విద్యార్థుల చేరికతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం పాఠశాల చైర్మన్ ప్రసాద్ , ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ ( ఏపీ ఎంఎస్) తెహిర్ సుల్తానా ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని సూచించారన్నారు. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడంలో వృక్షారోపణ ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, వాటి పెరుగుదలను పర్యవేక్షించేందుకు “గ్రీన్ రిజిస్టర్” నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత మరియు సామాజిక విలువలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలను పచ్చదనంతో నింపి పరిశుభ్రమైన, పర్యావరణహిత విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజనీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల నిర్వహణ సంఘం( ఎస్ఎంసి) సభ్యులు, తల్లిదండ్రులు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ ఐ ఆర్.సర్వేను పారదర్శకంగ చేపట్టాలి.



రుద్రవరం.పల్లె వెలుగు: గ్రామాలలో చేపట్టనున్న ఎస్ ఐ ఆర్ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహాశీల్దార్ నాగవీణ బి ఎల్ వో లకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం తహాశీల్దార్ నాగ వీణ అధ్యక్షతన డిప్యూటీ తహాశీల్దార్ చంద్ర శేఖరయ్య ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్.సర్వే ప్రక్రియ విధి విధానాలపై ట్రైనర్ బి ఎల్ వో లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే ప్రారంభం కానుందని ప్రతి ఒక్క బిఎల్ఓ ఈ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని సూచించామన్నారు. అలాగే సర్వే ప్రక్రియలో భాగంగా బిఎల్ వో లు ఇంటి వద్దకు వచ్చినప్పుడు ఓటర్లు వారి వివరాలతో పాటు ఒక పాస్పోర్టు ఫోటో సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు, తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో 70 మామిడి చెట్లు దగ్ధం.

**రూ 15 లక్షల మేరా నష్టం.**



రుద్రవరం. పల్లె వెలుగు : చెట్లు ఏపుగా పెరిగి కాయలు కాసి పంట చేతికి అందే సమయంలో అగ్ని ప్రమాదం సంభవించి దాదాపు రూ 15 లక్షల దాకా విలువచేసే 70మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. రుద్రవరం మండలంలోని పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన మిద్దె శివుడు కుమారుడు మిద్దె శంకరయ్య పెద్ద కంబలూరు పొలిమేరలోని 966 సర్వే నెంబర్ పొలములో మామిడి చెట్లు సాగు చేశారు. మామిడి చెట్లు సాగు చేసి దాదాపు 5 సంవత్సరాలు పైబడి చెట్లు బాగా పెరిగి మామిడికాయలు బాగా కాచి పంటను అమ్ముకునే సమయం లో అగ్ని ప్రమాదం సంబంధించి . 70 మామిడి చెట్లు అగ్నికి ఆహుతి అయినట్టు బాధితుడు మిద్దె శంకరయ్య తెలిపారు. తన మామిడి చెట్ల పంట అమ్ముకునే సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు మంటలు వేసి తన మామిడి చెట్లు కాలిపోవడానికి కారణమయ్యారన్నారు. కాలిన మామిడి చెట్ల విలువ దాదాపు రూ 15 లక్షల పైగా నష్టం జరిగి ఉంటుందని బాధితుడు తెలిపారు. కాలిపోయిన మామిడి చెట్లను వ్యవసాయ అధికారులు పరిశీలించి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎరువులు, విత్తనాలు, సబ్సిడీల పేరుతో వచ్చే నకిలీ సందేశాలు, ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దు.

**- అధికారిక d-Krishi, APAIమీ ప్లాట్‌ఫారమ్‌లను మాత్రమే వినియోగించాలి.**

**☛వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు.**

**☛ రైతులు, ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేప థ్యంలో రైతులు నకిలీ విత్తనాలు, నాణ్యతలేని ఎరువులు, సబ్సి డీలు మరియు ప్రభుత్వ పథకాల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలి పారు.ఇటీవల కొందరు వ్యక్తులు నకిలీ, నాణ్యత లేని విత్తనాలను విక్రయిస్తూ రైతులను మోసగించేందుకు ప్రయత్ని స్తుండగా, మరోవైపు సైబర్ నేరగాళ్లు ఎరువుల పంపిణీ, సబ్సిడీలు, ప్రభుత్వ పథకాల పేరుతో నకిలీ సందేశాలు, ఫోన్ కాల్స్, వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లు మరియు లింకుల ద్వారా రైతుల వ్య క్తిగత, బ్యాంకు వివరాలను సేకరించే ప్రయత్నాలు చేస్తారని తెలిపారు. రైతు లు విత్తనాలను లైసెన్స్ పొందిన డీలర్లు, గుర్తింపు పొందిన దుకాణాల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సమయంలో ప్యాకెట్‌పై ఉన్న కంపెనీ పేరు, బ్యా చ్ నంబర్, గడువు తేదీ, ధృవీక రణ వివరాలను పరిశీ లించి, తప్ప నిసరిగా బిల్లు తీసుకుని భద్రపర చుకోవాలని పేర్కొన్నారు విత్తనాల కొనుగోలు, నమోదు ప్రక్రి యలకోసం ప్రభుత్వం అందుబాటులో ఉంచిన ు-ఖతీఅంస్త్రఱ యాప్‌ను మాత్రమే వినియోగించాలని,ఎరువుల కొను గోలు కోసం అమలులో ఉన్న ూ్రూూ ×మీ (ూఅంన్ప్రతీఖ ూ్రతీఖuవంస్త్ర ూస్త్రతీఱ ఎబశ్రీబతీఖశ్రీ ×అజూbం మీఖఱఖ్రవవఎవ త్‌ ూఎర్‌వఎ) విధానాన్ని మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. అన ధికార యాప్‌లు, వెబ్ సైట్లు, సోషల్ మీడియా ద్వారా వచ్చే సందేశాలను నమ్మరాదని హెచ్చరించారు.ఆధార్ నంబర్, బ్యాంకు ఖాతావి వరాలు, ఓటీపీలు, యూపీఐ పిన్ లు, పాస్‌వర్డు వంటి వ్యక్తిగత సమాచా రాన్ని ఎవరికీ తెలియజేయరాదని, ప్రభుత్వ శాఖలు ఎప్పు డూ ఫోన్ ద్వారా ఇటువంటి వివరాలను అడగవని గుర్తుంచుకోవాలని సూచించారు.సోషల్ మీడియా, వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా వచ్చే అనుమానాస్పద లింకుల ను క్లిక్ చేయవద్దని, తెలియని వ్య క్తులు పంపిన ఫైళ్లను డౌన్‌లోడ్ చే యవద్దని హెచ్చరించారు.సోషల్ మీడియా లేదా అన ధికార వ్యక్తుల ద్వారా విక్రయించే విత్తనాలను కొనుగోలు చేయరాదని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఎరు వుల పంపిణీ, రైతు సంక్షేమ కార్యక్రమా లకు సంబంధించిన సమాచారం కోసం సంబంధిత వ్యవసాయశాఖ అధికారు లను లేదా అధికారిక ప్ర భుత్వ వెబ్‌సై ట్లను మాత్రమే సంప్ర దించాలని రైతు లకు సూచించారు.అనుమానాస్పదంగా కనిపించే నకిలీ విత్తనాలు,విక్రయాలు మోసపూరిత సందేశాలు లేదా ఫోన్ కా ల్స్ గురించి వెంటనే సమీపంలోని మం డల వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి లేదా ఝఝఝ.ఎఎవతీఎతీఅఎవ. స్త్రశీఴ.ఱఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు న మోదు చేయాలని తెలిపారు.”అప్రమత్తతే రక్షణ. ప్రభుత్వం అందుబాటులో ఉంచిన అధికారిక ప్లాట్‌ఫారమ్‌లను మాత్రమే వినియోగిస్తూ, జాగ్రత్తగా వ్యవహరిస్తే రైతులు నకిలీ విత్తనాలు మరియు సైబర్ మోసాల బారిన పడ కుండా ఉండగలరు” అని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

# ఆళ్లగడ్డలో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన

**● రాష్ట్ర ప్రజలను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు ● సూపర్ సిక్స్ పథకాల హామీల పేరుతో ప్రజలను వంచించారు ● వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు కొత్త కాదు ● రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపివేసిన ఘనత చంద్రబాబుదే మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ● నియోజకవర్గంలో ఏ పనికైనా కప్పం కట్టాల్సిందే ● ప్రజలంతా గమనించి రాబోయే ఎన్నికల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించాలి ● మాజీ ఎమ్మెల్యే గంగుల నాని**

ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 12 పల్లె వెలుగరాష్ట్ర ప్రజలను సూపర్ సిక్స్ పథకాల హామీల పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు వంచించి వెన్నుపోటు పొడిచారని మాజీ విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్రారెడ్డి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డిలు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని నిరసిస్తూ శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలో వైకాపా ఆధ్వర్యంలో వెన్నుపోటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి భారీ సంఖ్యలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెన్నుపోటు పొడవడం కొత్త కాదన్నారు. ఆనాడు వాళ్ల మామకు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారని.. 2014లో ప్రజలకు రుణమాఫీ చేస్తామని చెప్పి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. రైతు భరోసా అమలు చేయలేకపోయారని, అర్హులకు సంక్షేమ పథకాలు అందించలేకపోయారని, డీఎస్సీలో అర్హులైన నిరుద్యోగులను మోసం చేశారని ఆయన



ఆరోపించారు. ప్రజలు చంద్రబాబు మాయలో పడి మోసపోయారని ఇప్పటికైనా ఆలోచన చేసుకోవాలన్నారు. సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే గంగులనాని మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక పథకాలు అమలు చేయలేక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వైకాపాను గొడ్డలి పార్టీ అంటూ తెదేపా వారు విమర్శిస్తున్నారని ప్రజలను వెన్నుపోటు పొడిచిన మీ పార్టీని వెన్నుపోటు పార్టీగా మేము నామకరణం చేస్తున్నామని గంగుల అన్నారు .

ఇక ఆళ్లగడ్డ విషయానికొస్తే నియోజవర్గంలో ఏ పనికైనా కమిషన్ ఇవ్వనిదే ముందుకెళ్లే లేని పరిస్థితులు నెల కొన్నాయన్నారు. తాలుకాలో జరుగుతున్న దుర్మార్గాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు వచ్చాయని వచ్చే స్థానిక సంస్థల్లో అన్ని స్థానాలకు పోటీ చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర వైకాపా కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు వస్తున్నారంటే ఆయన వెంట దొంగల ముఠా వస్తుందని దోచుకునేవారు వస్తారని ఆరోపించారు. నియోజకవర్గాల్లో బాదుడే బాదుడు కార్యక్రమం జరుగుతోందని ఉచిత పేరుతో 7,500, మన్ను తీసుకోవాలన్న కప్పం కట్టాల్సిందేనని ప్రతి దానికి డబ్బు ఇవ్వనిదే పని కావడం లేదని ఆరోపించారు. ఎమ్మార్వో కార్యాలయాల్లో లంచాలు ఇవ్వనిది పని కావడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలని తెదేపా వాళ్ళ తాటాకుల చప్పుళ్లకు ఎవరు భయపడరని వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల నుండి దోచుకున్న సొమ్మును కక్కిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ బాబూలాల్, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి మాజీ ఎంపీ వీరభద్రుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి ప్రసంగించారు. ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయం నుండి పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నాలుగు రోడ్ల సెంటర్కు చేరుకుంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గంగుల నాని పూలమాలలు వేసి నివాళులర్పించారు., మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, సిరివెళ్ల సలాం, మాజీ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, అరికట్ల శివరాంరెడ్డి, డాక్టర్ శీలం సురేంద్ర నాథ్ రెడ్డి, కేకే, గంగుల రామిరెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి , సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, మాదం చెన్నయ్య ,మాదం కిషోర్, మైనారిటీ నాయకుడు అల్లా బకాష్, హుస్సేన్ రెడ్డి, నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి ,తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గీతా పరివార్ వేసవి శిబిరం ముగింపు

**● బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ● ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ఎస్ఎస్ నగర సేవా ప్రముఖ్ వి.వి. సత్యనారాయణ ● కర్నూలు నగర సమాచారం: నగరంలోని కేశవ మెమోరియల్ స్కూల్ నందు గీతా పరివార్ సంస్థ తరపున శ్రీమతి హేమలత ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహించిన వేసవి శిబిరం (సమ్మర్ క్యాంప్)**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అత్యంత వైభవంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో బాలబాలికలచే ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఎఈ శిబిరంలో శిక్షణ పొందిన 20 మంది బాలబాలికలు భగవద్గీత శ్లోకాలు, కోలాటం, యోగాసనాలతో పాటు పలు నైతిక విలువలతో కూడిన అంశాలను అద్భుతంగా ప్రదర్శించి ఉపస్థితులను విశేషంగా ఆకట్టుకున్నారు. చిన్నారుల్లో సంస్కృతిని పెంపొందించడం అభినందనీయం: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్రీయ




స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కర్నూలు నగర సేవా ప్రముఖ్ శ్రీ వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే పిల్లలకు భగవద్గీత శ్లోకాలు, యోగా, సాంప్రదాయ కళలను నేర్పించడం ద్వారా వారిలో దేశభక్తి, సంస్కృతి పట్ల గౌరవం పెరుగుతాయన్నారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ చిన్నారులకు ఇటువంటి ఉత్తమ శిక్షణ ఇచ్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

**ఘనంగా బహుమతుల ప్రధానం:**

శిబిరంలో చురుగ్గా పాల్గొని, ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ ముగింపు వేడుకల్లో కేశవ స్మృతి మండలి ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీ సందిట మహేష్, ఆంధ్ర రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు వీరప్ప, కేశవ మెమోరియల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయిని శ్రీమతి ఉష, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించండి

**- బూత్ ఏజెంట్లకు కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి**

**● ఎస్ఐఆర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి ● ఈ నెల 15 నుంచి ఇంటింటికీ బీఎల్‌వోలు ● అర్హులైన ఏ ఒక్క ఓటు తొలగించబడదు ● పత్రాలు, వివరాలను ప్రజలు ఇప్పుడే సిద్ధం చేసుకోవాలి**




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ఐఆర్)ను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు, బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), ప్రజలు సమిష్టిగా సహకరించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. శుక్రవారం స్థానిక బాలాజీ నగర్‌లోని కర్నూలు కన్వెన్షన్ హాల్‌లో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐఆర్ లక్ష్యాలు, విధివిధానాలు, బీఎల్ఏల పాత్ర, ప్రజల బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా, తప్పులులేనిదిగా రూపొందించడమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, నకిలీ లేదా ద్వంద్వ నమోదులను గుర్తించి సరిచేయడం ఈ ప్రక్రియలో భాగమన్నారు. అర్హత కలిగిన ఏ ఓటును తొలగించబడదని స్పష్టం చేశారు. ఈ నెల 15వ తేదీ నుంచి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి ఓటరికి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, వాటిని ఓటర్లు స్వయంగా పూర్తి చేసి బీఎల్‌వోలకు అందించాలని సూచించారు. ఒక ఫారంపై బీఎల్‌వో సంతకం చేసి రసీదు రూపంలో ఓటరుకు తిరిగి అందజేస్తారని వివరించారు. ప్రజలు తమ ఈపిక్ (ఓటరు గుర్తింపు కార్డు), రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, కుటుంబ సభ్యుల ఓటరు వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. 2002 సంవత్సరానికి సంబంధించిన ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రం నంబర్, పార్ట్ నంబర్, వరుస సంఖ్య, తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు, నానమ్మల ఈపిక్ వివరాలు అందుబాటులో ఉంటే మ్యాపింగ్ ప్రక్రియ మరింత సులభంగా జరుగుతుందని తెలిపారు. వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఇటీవల ఓటరుగా నమోదు చేసుకున్న వారు తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. బీఎల్ఏలు ఎస్ఐఆర్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అనంతరం పేర్లు, వివరాలు సరిచూసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో చేర్పులు, సవరణలు, అభ్యంతరాలకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి సమర్పించాల్సిన బాధ్యత బీఎల్ఏలపై ఉందన్నారు. ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటరు జాబితా తయారీలో రాజకీయ పార్టీలు, బీఎల్ఏలు, ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఎన్నికల సంఘానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# కర్నూలును పలకరించిన వరుణుడు: భానుడి

# భగభగల నుంచి ఉపశమనం!

**- ఎండల తీవ్రతతో అల్లాడిన జనానికి దక్కిన చల్లని ఊరట**
**- గత కొన్ని రోజులుగా కురుస్తున్న అమృత వర్షాలు.. పులకించిన సీమ గడ్డ**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాను వరుణ దేవుడు కరుణించాడు. గత కొన్ని నెలలుగా ఎండల తీవ్రతతో, ఉక్కపోతతో నరకయాతన అనుభవించిన కర్నూలు నగర ప్రజలకు ఎట్టకేలకు ఊరట లభించింది. రోహిణి కార్తె ముగిసి, మృగశిర ప్రవేశంతో జిల్లా వ్యాప్తంగా వర్షాకాలం ఆశాజనకంగా ప్రారంభమైంది. గత కొన్ని రోజులుగా క్రమం తప్పకుండా కురుస్తున్న వర్షాలతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. తీవ్రమైన ఎండాకాలం తర్వాత కురుస్తున్న ఈ వర్షాలు నగర ప్రజల గుండెల్లో అమృతధారల్లా మారాయి.

**ఎండల ఇబ్బందులు పగటికలగా..**

ఈ ఏడాది వేసవి కాలంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదైన సంగతి తెలిసిందే. భానుడి భగభగలకు జనం ఇళ్లనుంచి బయటకు రావడానికే భయపడ్డారు. మధ్యాహ్నం వేళల్లో రోడ్లన్నీ కర్ఫ్యూను తలపించాయి. తాగడానికి గుక్కెడు నీరు దొరకక, విద్యుత్ కోతలతో, ఉక్కపోతతో సామాన్యులు, వ్యాపారులు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. భూగర్భ జలాలు అడుగంటి బావులు, బోర్లు ఎండిపోవడంతో నీటి కోసం మహిళలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు.

కొన్ని రోజులుగా కురుస్తున్న మేఘామృతం..

అలాంటి కఠినమైన పరిస్థితుల తర్వాత, గత కొన్ని రోజులుగా వాతావరణంలో వచ్చిన మార్పులు జనంలో కొత్త ఆశలు రేకెత్తించాయి. వరుసగా కురుస్తున్న ముసురు, గాలివానలతో నగర వాతావరణం కాశ్మీరాన్ని తలపిస్తోంది. ఎండల ధాటికి వేడెక్కిన నేల తల్లి.. వరుస వర్షాలతో చల్లబడింది. గత ఐదారు రోజులుగా పడుతున్న వర్షాలు కేవలం వచ్చిపోయే జల్లుల్లా కాకుండా, భూమి తడిచేలా పడుతుండటంతో నగర ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

"నెల రోజులుగా ఉక్కపోతతో రాత్రిళ్లు నిద్రపట్టేది కాదు. ఇప్పుడు వాతావరణం చాలా ప్రశాంతంగా, చల్లగా మారింది. ఈ వర్షాలు నిజంగా దేవుడు ఇచ్చిన వర ప్రసాదం."

--- నగర వాసి ఆనందం

హర్షం వ్యక్తం చేస్తున్న రైతాంగం

నగర ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగం సైతం ఈ తొలి వర్షాలకు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు. దుక్కులు దున్నుకోవడానికి, విత్తనాలు వేసుకోవడానికి ఈ తరుణం ఎంతో అనుకూలంగా ఉండటంతో జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి.

మొత్తానికి, భానుడి బారి నుంచి కర్నూలు విముక్తి పొందింది. ముసురు పట్టిన ఆకాశం, చల్లని గాలులు, నిరంతరం కురుస్తున్న వర్షాలు నగరానికి సరికొత్త రూపాన్ని ఇచ్చాయి. రాబోయే రోజుల్లో కూడా వర్షాలు ఇలాగే సమృద్ధిగా కురిసి, తాగునీటి, సాగునీటి కష్టాలు పూర్తిగా తీరాలని కర్నూలు ప్రజలు కోరుకుంటున్నారు.

# స్వల్ప వ్యయ నిర్వహణ పనులను వెంటనే చేపట్టాలి

**- కర్నూలు నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం**
**- కనీస సదుపాయాల కల్పనలో జాప్యం తగదు**





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :కర్నూలు నగర ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు వంటి ప్రాథమిక సేవల్లో స్వల్ప వ్యయంతో ఎక్కువమందికి ప్రయోజనం చేయగలిగే పనులను వెంటనే చేపట్టాలని నగరపాలక సంస్థ చల్లా ఓబులేసు ఆదేశించారు. శుక్రవారం ఆయన ఏ.క్యాంపు చాణక్యపూరి కాలనీ, లక్ష్మీగార్డెన్స్, జొహరపురం, రాజేశ్వరి నగర్, ఎఫ్‌సిఐ కాలనీ, చల్లా వారి వీధి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. తాగునీటి సరఫరాపై స్థానికులకు ఆరా తీశారు. పుష్‌కార్టుల మరమ్మత్తులు, నీటి సమస్య తీవ్రత ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో పైప్‌లైన్ల అనుసంధానం వంటి నిర్వహణ పనులకు వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అదే విధంగా బళ్ళారి చౌరస్తా వద్ద బైపాస్ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18న ఎస్ఏపి క్యాంపులో పారిశుద్ధ్య కార్మికులకు యోగాసనాలు కార్యక్రమం కోసం వేదికను పరిశీలించారు. రాజేశ్వరి నగర్ పార్కులో బెంచీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించారు. స్వచ్ఛత నాణ్యతపై ప్రజలతో మాట్లాడారు. బయట వరండాలో 12 టేబుల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇంస్పెక్టర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రిపేర్ల పేరుతో చెరువులో నీరు ఖాళీ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12: మరమ్మతుల పేరుతో చెరువులో నిండుగా ఉన్న నీళ్లను కొందరు నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం నీళ్లను బయటికి వదిలి వేస్తున్నారు. భూగర్భ జలాలనుశ్రీ పెంచాలని లక్ష్యంతో జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జల రక్షణ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తుంటే, కొందరు నాయకులు ఇందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు. రైతు ప్రయోజనాలను పక్కనపెట్టి చెరువులో నీటిని వదిలేసి రైతుల పొట్ట కొట్టే విధంగా ప్రవర్తిస్తున్నారు. చెరువు మరమ్మతుల పేరిట నీటిని వదిలివేస్తూ ఉండటంతో రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు మైనర్ ఇరిగేషన్ అధికారులు కూడా స్వార్థపరులకు వంత పాడుతున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బండి ఆత్మకూరు చెరువు నీటిని వదిలివేస్తూ ఉండటంతో రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. రిపేర్ల పేరుతో మరమ్మతుల అన్న సాకుగా తీసుకొని అక్రమార్జనకు పాల్పడే ప్రయత్నాలకు కొందరు తెరలేపుతున్నారని రైతులు చర్చించుకుంటున్నారు. చెరువులోని నీటిని పూర్తిగా వదిలేసి నేషనల్ హైవే రోడ్డుకు మట్టిని తరలించేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు పేర్కొంటూ ఉన్నారు. అయితే చెరువులో తూములు రిపేర్లు అంటూ మైనర్ ఇరిగేషన్ అధికారులు పేర్కొంటూ ఉండటాన్ని రైతులు తప్పుపడుతున్నారు. చెరువులో నీరు గత రెండు రోజులుగా వృధాగా పోతూ ఉండటంతో భవిష్యత్తులో తమ ఆయకట్టు పొలాల పరిస్థితి ఏమిటి అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వర్క్‌షాప్

**ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహణ**






ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 12 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో, ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ణి కళ్యాణ మండపంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అన్ని క్లస్టర్లు, యూనిట్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ/వార్డు కమిటీలు, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులకు బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర, బాధ్యతలు ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో ఇంటింటి ఓటరు ధృవీకరణ ఓటర్ల కుటుంబ వృక్షం ఆధారంగా మ్యాపింగ్, ఎన్యూమరేషన్ ఫారమ్ నింపే విధానం, ఓటరు వివరాల పరిశీలన, అప్లోడింగ్ మరియు ద్వారా వెరిఫికేషన్ ప్రక్రియలపై సవివరంగా శిక్షణ అందించారు. కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ క్లస్టర్లు, యూనిట్లు మరియు బూత్ కన్వీనర్లకు ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శక పుస్తకాలను పంపిణీ చేశారు. ఓటరు జాబితాల్లో పారదర్శకత, ఖచ్చితత్వం మరియు ప్రతి అర్హుడైన ఓటరు నమోదు లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ వినయ్, క్లస్టర్లు, యూనిట్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ/వార్డు కమిటీలు, మండల మరియు పట్టణ కమిటీలు, జిల్లా కమిటీ సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోన్‌లో వైఎస్సార్ సీపీ బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సు

☛ఎన్నికల ప్రక్రియ,ఎస్ ఐ ఆర్ అంశాలపై సమగ్ర శిక్షణ

☛ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి







పల్లె వెలుగు –డోన్ డోన్ నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన సదస్సు స్థానిక 'ఎం కన్వెన్షన్ హాల్' నందు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మాజీ ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్య సమక్షంలో, ఆయన దిశా నిర్దేశంలో ఈ సదస్సును నిర్వహించారు. రాబోయే రాజకీయ, ఎన్నికల వ్యూహాల్లో భాగంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.
?ఎన్నికల ప్రక్రియపై ప్రత్యేక అవగాహన:
?ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బూత్ లెవల్ ఏజెంట్లకు ఎన్నికల నియమావళి, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ాx= అంశాలపై ఏజెంట్లకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ, క్షేత్రస్థాయిలో వారు ఎలా వ్యవహరించాలనే దానిపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతి ఓటరు నమోదు, మార్పులు–చేర్పులపై బూత్ స్థాయి నుంచే గట్టి నిఘా ఉంచాలని ఆయన పిలుపునిచ్చారు. "పార్టీ విజయానికి బూత్ లెవల్ ఏజెంట్లే వెన్నెముక లాంటివారు. క్షేత్రస్థాయిలో ప్రతి నియోజకవర్గ కార్యకర్త అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి డోన్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు నియోజకవర్గ, మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ సీపీ అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ ఎంతో శ్రద్ధగా శిక్షణా అంశాలను నోట్ చేసుకున్నారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఈ అవగాహన సదస్సు అత్యంత విజయవంతమైందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# నమ్మకానికి నిదర్శనం, అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా మా మంచి ఉమ్మడి ప్రభుత్వం.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.





పల్లె వెలుగు తిరుపతి బ్యూరో. నమ్మకానికి నిదర్శనం, అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శుక్రవారం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ల నాయకత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం రాష్ట్రంలో ఈ రెండు సంవత్సరాలు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన పాలన అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. తిరుపతిలో నిర్వహించిన 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం విజయోత్సవ సభలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని, అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, ప్రజల విశ్వాసమే మా బలం, ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర ప్రగతికి కట్టుబడి పనిచేస్తామని, నమ్మకానికి నిదర్శనం. అభివృద్ధికి చిరునామా, సంక్షేమానికి భరోసా, ఇదే మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ఊరికి ఉపకారి రైతు ఎల్లయ్య





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 12: సొంత గ్రామానికి, సమాజానికి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఊరి బాగు కోసం తన పొలంలో ఉన్న సొంత బోరునే గ్రామానికి ధారాదత్తం చేసి ఊరికి ఉపగారిగా పేరు గడిస్తున్నాడు ఓ అన్నదాత. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.... బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న రామాపురం గ్రామంలో దశాబ్దాల కాలం నుండి బోరుబావి నీళ్లనే ఆ గ్రామస్తులు తాగునీటిగా వినియోగిస్తున్నారు, శుభకార్యాలకు కూడా ఈ నీటిని వాడుకుంటూ ఉన్నారు. గ్రామంలో ఎప్పుడో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నిరుపయోగంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా నియమితులైన తాసిల్దార్ పద్మావతమ్మ తాగునీటి విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలో త్రాగునీటి ని ప్రజలకు అందించాలని ఉద్దేశంతో గ్రామస్తులతో గ్రామ పెద్దలతో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ తరుణంలోనే గ్రామానికి చెందిన బోయ ఎల్లయ్య అనే రైతు తన పొలంలో ఉన్న బోరును గ్రామంలో తాగునీటికి వాడుకునేందుకు గ్రామానికి ఇస్తానని అధికారులతో చెప్పి వెంటనే, బోరుతోపాటు సెంటు పొలాన్ని కూడా అధికారులకు ధారాదత్తం చేశారు. రైతు పొలం నుండి ప్రత్యేకంగా గ్రామం వరకు ఉన్న పైపులైన్లకు పైపులను అనుసంధానం చేశారు. పైపు లైను నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రత్యేకంగా బోరు వద్ద మోటారు ఏర్పాటు చేశారు. శుక్రవారం తాసిల్దారు పద్మావతమ్మ బోరు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోరును దానం చేసిన రైతు బోయ ఎల్లయ్యను ఆ ప్రాంతానికి తీసుకొని వెళ్లి అతని సమక్షంలో పూజలు చేశారు. సొంత లాభం మానుకొని పొరుగు వారికి సాటి పడఓయ్ అన్న మాటకు అర్థం చెబుతూ, బోయ ఎల్లయ్య అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. బోరును గ్రామానికి దానం చేసిన బోయ ఎల్లయను తాసిల్దార్ పద్మావతమ్మ ప్రత్యేకంగా అభినందించారు. నీటి విషయంలో ప్రత్యేకంగా చొరవ చూపిన తాసిల్దార్ పద్మావతమ్మను గ్రామస్తులు అభినందించారు. స్పెషలాఫీసర్ గా తాను బాధ్యతలు తీసుకొన్న స్వల్ప కాలంలోనే గ్రామంలో నీటి సమస్య పరిష్కారం కావడం తనకు సంతోషాన్ని కలిగించిందని తాసిల్దార్ పద్మావతమ్మ ఆనందం వ్యక్తం చేశారు.

# నేర నియంత్రణ ప్రజల భద్రతే లక్ష్యం.






పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదే శాల మేరకు కర్నూలు జిల్లా లో ప్రజల భద్రత శాంతిభద్రతల పరిర క్షణ కోసం 'విజిబుల్ పోలీ సింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసా గిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణకుఅను మానాస్పద వాహనాలను తని ఖీలు చేపడుతున్నారు .కర్నూలు, ఎమ్మి గనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ లలో విజిబుల్ పోలీ సింగ్ చేపట్టారు. కర్నూలు నగరం లో కర్నూల్ ఒకటవపట్టణ సిఐ మారుతి శంకర్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్ బృందాలు, క్యూఆర్టీ పోలీ సు బృందాలు పాల్గొని కట్టుదిట్టం గా విజిబు ల్ పోలీసింగ్ చేపట్టా రు. డ్రంక్ ఒ డ్రైవ్ పరీక్షలు నిర్వ హించారు.రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. ప్రజ లు పోలీసులకు సహ కరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వాలని సూచించా రు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 కు గాని లేదా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

# గ్రంథాలయ సెస్ బకాయిల వసూళ్లలో వేగం పెంచాలి.

● వర్షాకాలంలో ప్రజారోగ్య రక్షణకు అప్రమత్తంగా ఉండాలి. ● స్వచ్ఛ పదం, త్రాగునీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. గ్రంథాలయ సెస్ బకాయిల వసూళ్లు, స్వచ్ఛ పదం కా ర్య క్ర మా ల సమర్థవంతమైన అమలు, వర్షాకాలంలో ప్రజారోగ్య పరిరక్షణ, త్రాగునీటి నిర్వహణ తదితర అంశాలపై స్పెషల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యోగులు చాలా కాలంగా జీతాలు, పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో గ్రంథాలయ సెస్ బకాయిల చెల్లింపులను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వసూలు చేసే పన్నులలో గ్రంథాలయ సెస్‌ను సకాలంలో చెల్లించి బకాయిలను పూర్తిగా క్లియర్ చేయాలని ఆదేశించారు. వచ్చే వారంలో నిర్వహించే సమీక్ష నాటికి పురోగతి కనిపించకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని ప్రతి బుధవారం తప్పనిసరిగా నిర్వహించి గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచాలని సూచించారు. ముఖ్యంగా పర్యాటక ప్రాంతాలు, ప్రధాన రహదారులు, ఆలయ మార్గాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుని నీటి నిల్వలు ఏర్పడకుండా చూడాలని ఆదేశించారు.
వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీటి సరఫరా వ్యవస్థలను నిరంతరం పర్యవేక్షిస్తూ క్లోరినేషన్ ప్రక్రియను తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. వాటర్ ట్యాంకులను శుభ్రపరచడం, నీటి నమూనాలను పరీక్షించడం ద్వారా డయేరియా, ఫుడ్ పాయిజనింగ్ వంటి వ్యాధులను నివారించాలని ఆదేశించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ కోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఆధారంగా సేకరించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా, మండల స్థాయి కమిటీలు సమర్థవంతంగా పనిచేసి కుటుంబాల వివరాలను పరిశీలించి ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా త్రాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, స్వచ్ఛ రథం వంటి మౌలిక సేవలపై ప్రజల్లో సంతృప్తి పెరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. విద్యుత్ సమస్యల కారణంగా నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీల ఆదాయం పెంపుపై దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలకు మరింత నిధులు సమకూరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# 19 మంది ఆర్ఎస్ఐలు.
# కన్వర్షన్ కింద ఎస్ఐలుగా పదోన్నతి .





పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. ఆర్మ్డు రిజర్వ్డ్ లో ఆర్ఎస్ ఐలుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల సివిల్ ఎస్ఐలుగా పదో న్నతి పొందిన 19 మంది శుక్రవా రం కర్నూలులోని డీఐజీ రేంజ్ కార్యాలయంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సం దర్భంగా డీఐజీ వారికి శుభా కాంక్షలు తెలియజేసి, పదోన్నతి అనంతరం మరింత బాధ్యతా యుతంగా విధులు నిర్వహించా లని సూచించారు. ప్రజలకు సత్వ ర న్యాయం అందించే విధంగా పోలీసులు కృషి చేయాలని తెలి పారు.క్రమశిక్షణ, నిజాయితీ, అంకి తభావంతో పనిచేస్తూ శాఖ ప్రతి ష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలుగా పదో న్నతి (2009, 2012, 2015, 2018 బ్యాచ్ ల ) పొందిన 19 మంది అధికారులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు హాస్టల్లో ఏ సీ ఎం ఆల్ఫా సైపర్ మెత్రిన్ పిచికారి

బద్వేల్, జూన్ 12:పల్లె వెలుగు బద్వేలు పట్టణంలోని కోటవీధి పరిధిలో గర్ల్స్ హాస్టల్ ఒకటి, రెండు , ఎస్సీ బాలర హాస్టల్, బీసీ హాస్టల్, కాలేజీ గర్ల్స్ హాస్టల్ ,కాలేజీ బాయ్స్ హాస్టల్ ,నందు దోమల నివారణకై ఎన్ వి బి డి సి పి మలేరియా సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ హాస్టల్లో పిచికారి చేయించడం జరిగింది.అనంతరం కోటవీధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది దోమల కొట్టకుండా దోమల పుట్టకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతను శుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వ ఉన్న డ్రమ్ములు, తొట్లు వారానికి ఒక గంట సేపు ఆరబెట్ట కోవడం వల్ల లార్వా ఉత్పత్తి కాకుండా నిరోధించవచ్చని, అలాగే దోమల కొట్టకుండా మనం పాటించవలసిన జాగ్రత్తలు దోమతెరల్లో నిద్రించడం వేపాకు పొగ వేసుకోవడం వల్ల దోమల కొట్టకుండా కాపాడుకోవచ్చు అలాగే ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందువలన బయట పొలంలో పనులు చేసే రైతులు గాని వడదెబ్బ గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని ఉదయం పది గంటల లోపల సాయంత్రం ఐదు గంటల తర్వాతనే బయట పనులు చేసుకోవాలని వడదెబ్బ తగిలిన తర్వాత ప్రాథమికంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఖఅఎ, ం ఆశా దగ్గర ఉన్నాయని తెలియజేయడమైనది. హెల్త్ అసిస్టెంట్ శ్రీ రామయ్య మాట్లాడుతూ ప్రతి సోమవారం వెక్టార్ కంట్రోల్ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే యాప్ లను ఏఎన్ఎమ్స్ అప్లోడ్ చేయాలని తెలియజేయడమైనది. హెల్త్ అసిస్టెంట్ జనార్ధన రావు మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటా లార్వా సర్వేలు ఫీవర్ సర్వేలు చేపడుతున్నామని ఎక్కడ కూడా డెంగు మలేరియా చికెన్ గునియా బోధకాలు మెదడువాపు వ్యాధులకు సంబంధించి ఎటువంటి కేసులు నమోదు కావడం లేదని తెలియజేయడం జరిగింది.. హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జూన్ నెల ఒకటి నుండి 30వ తేదీ వరకు మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు జరుగుతున్నందున పరిశుభ్రతగా ఉంచుకోవాలని ఎవరికైనా జ్వరాలు వస్తే ప్రభుత్వ ఆస్పత్రికి పోయి రక్త పరీక్షలు వైద్యం చేయించుకోవాలని అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటవీధి గర్ల్స్ హాస్టల్ వార్డెన్స్ లక్ష్మీదేవి, సంపూర్ణమ్మ, ఏఎన్ఎంస్ స్వాతి, ఆశ అనిత,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com